

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 26 | నవంబర్ | 2025 | పేజీలు : 20





# మోగిన పంచాయతీ ఎన్నికల నగారా

- మూడు విడతలలో పంచాయతీ ఎన్నికలు
- డిసెంబర్ 11,14,17 తేదిల్లో ఎన్నికల నిర్వహణ
- ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 25, మేజర్ న్యూస్: పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఇప్పటికే రిజర్వేషన్ల కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఈసీకి పూర్తి వివరాలు ఇవ్వడంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ ఎన్నికల సంఘం మంగళవారం విడుదల చేసింది. మొదటి విడత పోలింగ్ వచ్చే నెల 11న మిగతా 2లో..

## నేడు కేటీఆర్ రాక




- మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- పార్టీ ఫిరాయింపులే కడియం బ్రాండ్
- మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య

హనుమకొండ, నవంబర్ 25 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రతి సంవత్సరం నవంబర్ 26 నుండి డిసెంబర్ 9 వరకు 11 రోజులపాటు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తు న్నామని దానిలో భాగంగా నేడు హనుమకొండ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు పాల్గొనే దీక్ష దివాస్ సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నామని మిగతా 2లో..

## పేదలకు సేవ చేయడమే మన లక్ష్యం

- జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది
- వరంగల్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య





జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: మనందరి ప్రధాన కర్తవ్యం పేద ప్రజలకు సేవ చేయడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారంవరంగల్ ఎంపీ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ లో జరిగిన 'దిశా' సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మిగతా 2లో..

నాపాక దేవాలయ పరిస రాలలో

## గుప్త నిధుల కోసం తవ్వకాలు

బంగారం నిక్షేపాలు, లభించినట్లు ప్రచారం?



2 లో

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను

## వెంటనే అమలు చేయాలి

హనుమకొండలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 'మహా రైతు దీక్ష'



7 లో

# నేడు కేటీఆర్ రాక

మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని కార్యకర్తలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వినయ్ భాస్కర్ తెలిపారు. తన అవసరాలకు అనుగుణంగా పార్టీ ఫిరాయింపులే కడియం శ్రీహరి బ్రాండ్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ రాజ్యాంగాన్ని, స్పీకర్ ను అవమానించే విధంగా తను రాజీనామా చేయను అంటున్నారు నువ్వు రాజీనామా చేయకు కడియం శ్రీహరి బహిష్కరణకు సిద్ధంగా ఉండు అన్నారు. తనకు తానే నీతిమంతుడు అని చెప్పుకునే కడియం శ్రీహరి దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారని గ్రామాల్లో కనీసం తిరిగే పరిస్థితి లేదని అన్నారు. కడియం శ్రీహరి అంత నీతిమంతుడు అయితే రెండు సంవత్సరాలు చేసిన అభివృద్ధి పైన శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అనే నిబంధన సుప్రీంకోర్టులో ఉంది అని తెలిసి బీసీలను మోసం చేసేందుకు హంగామా చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసి ప్రధానమంత్రి కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేయకుండా తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరి రమాదేవి, కార్పొరేటర్లు చెన్నం మధు, రంజిత్ రావు, సోద కిరణ్ , జోరిక రమేష్, పులి రజనీకాంత్ , మేకల బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాపాక దేవాలయ పరిస రాలలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

### బంగారం నిక్షేపాలు, లభించినట్లు ప్రచారం?



చిట్యాల, నవంబర్ 25 మేజర్ న్యూస్: బంగారు నిక్షేపాల కోసం గుడి సమీపంలో జెసిబి సహాయంతో తవ్వకాలు జరిపిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి .. చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో ఉన్న నాపాక సర్వతో భద్ర పురాతన దేవాలయలోని దక్షిణ వైపు వరుణ పర్వతం ప్రహరి గోడ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి సాయంతో చెట్లను తొలగించి సుమారు నాలుగు నుంచి ఐదు అడుగుల పొడవుతో చెట్లను తొలగించి తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు ఉన్నాయి. మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు పెండ్యాల ప్రభాకర చార్యులు దేవాలయం ధూప దీప నైవేద్యం పెట్టేందుకు రాగా ఆలయ పరిసరాలలో చెట్లు పడి ఉండటాన్ని గమనించారు. ఈ విషయాన్ని గ్రామస్తులకు చెప్పడంతో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు ప్రచారం జరిగింది. గతంలో ఆలయ పరిసరాలలో గుప్త నిధుల కోసం అనేక సార్లు తవ్వకాలు జరిపిన ఎలాంటి చర్యలు చేయకపోవడంతో మళ్లీ ఆలయంలో ఒకే శిలపై నలుగురు దేవత మూర్తుల విగ్రహాలు ఆలయ పున ప్రతిష్ట అనంతరం మళ్లీ గుప్త నిధుల కోసం తవ్వకాలు జరపడం అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తవ్వకాలు జరిపిన చోట మళ్లీ జెసిబి సాయంతో బండరాలను నేర్పి వెళ్లిపోయారు. ఆలయ ప్రాంగణంలో తవ్వకాలు జరిగినట్లు సమాచారం అందడంతో సమాచారం అందుకున్న టేకుమట్ల ఎస్సై సుధాకర్ పోలీస్ సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి రాజయ్య గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేసుకొని ఉన్న సీసీ కెమెరాల ను పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో జరిపిన తవ్వకాల వద్ద పెద్ద మొత్తంలో బంగారు నిక్షేపాలు లభించినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. తవ్వకాలు చేపట్టిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# మోగిన పంచాయతీ ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి..

, రెండో విడత 14 న, మూడో విడత 17న నిర్వహించనున్నట్లు తెలిపింది. ఓటింగ్ జరిగిన రోజునే ఓట్ల ను లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. షెడ్యూల్ రావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈనెల 27 వ తేది నుంచి మొదటి దశ ఎన్నికలకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 30 వ తేది నుంచి రెండో దశ , డిసెంబర్ 3వ తేది నుండి మూడో విడత నామినేషన్ల స్వీకరణ నిర్వహిస్తార న్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ, ఆదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలవుతుందన్నారు.

# పేదలకు సేవ చేయడమే మన లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..



కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ పాల్గొన్నారు .ముందుగా జల సంరక్షణ కై వివిధ చర్యలను చేపట్టి కేంద్రం నుండి జిల్లా కి జల పురస్కారం వచ్చేలా కృషి చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను ఎంపీ, శాసనసభ్యులు అభినందించారు అనంతరం జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్య, వైద్యం, ఆరోగ్యం, జాతీయ రహదారుల విభాగం, రోడ్ల భవనాలు, తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి ని క్షుణ్ణంగా సమీక్షించారు. కేంద్రం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు. కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లాలో సాధార ణ డిలీవరీలు జరగాలని, గ్రామాలలో మహిళా గర్భధారణ జరిగినప్పటి నుండి ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. సాధారణ డెలివరీలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం కృషి తో నేడు అన్ని అంశాల్లో కేంద్ర, రాష్ట్ర స్థాయి లో దూసుకు పోతోందన్నారు నిరుపేద లకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి గడప కి అందేలా అన్ని శాఖ ల అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారుస్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మండలానికి ఒక సోలార్ ప్లాంట్ జిల్లాలోని 12మండలాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో స్వయం సహాయక సంఘాలలోని కనీసం ఒక్కరికి రెండు గేదెలు లేదా నాలుగు ఆవులు పంపిణి చేయాలని దీని ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. జనగామ జిల్లా పాల ఉత్పత్తికి అనువైన వాతావరణం ఉంటుందని తెలిపారు. మండల సమాఖ్యల ద్వారా పిండి వంటల కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. దీంతో మ హిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడు తూ జిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేసేందుకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో మెలుకువల పైన నెల రోజుల పాటు టీచర్ లకు ఆన్లైన్ లో శిక్షణ ఇప్పిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై హెల్త్ కార్డులను అందించి స్పెషల్ డ్రైవ్ ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అన్ని టెస్టుల నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పై వారి తల్లిదండ్రులకు ఒక భరోసా ఇస్తున్నామన్నారు. ఈసారి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయి లో జిల్లాను మొదటి స్థానం లో నిలబెట్టేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళుతున్నట్లు తెలిపారు. సమావేశం లో డి ఆర్డీ వో వసంత, దిశా కమిటీ సభ్యులు మాధవి, వివిధ శాఖ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### ఆంగ్ల భాషలో విద్యార్థులు మెరుగ్గా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### దర్గా కాజీపేట జాగీర్, అయోధ్య పురం లోని ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



కాజీపేట రూరల్, నవంబర్ 25 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దర్గా కాజీపేట జాగీరు ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతో పాటు అయోధ్య పురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కాజీపేట జాగీర్ ప్రాథమిక పాఠశాలలో మూడు, నాలుగో తరగతులను కలెక్టర్ సందర్శించారు. నాలుగో తరగతిలో ఉపాధ్యాయురాలు ఆంగ్లంలో పాఠ్యాంశం చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాన్ని చదివించారు. తెలుగు ఆంగ్ల మాధ్యమ పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మూడో తరగతిని కలెక్టర్ సందర్శించి గణిత సబ్జెక్టును బోధిస్తుండగా కలెక్టర్ విద్యార్థులను గణితానికి సంబంధించిన ప్రశ్నలను వేయగా విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఉపాధ్యాయురాలు బ్లాక్ బోర్డుపై కూడికలు, తీసివేతల లెక్కలను రాయగా విద్యార్థులు సమాధానాలను రాశారు. ఆంగ్లంలో పఠనం చేసిన విద్యార్థులను, లెక్కలను రాసిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. అయోధ్య పురం లోని పాఠశాలలో తరగతులను కలెక్టర్ పరిశీలించి ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, అందరికీ పాఠ్యపుస్తకాలు ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వంట గదిలోని సరుకులను పరిశీలించి, విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడే విధంగా, రాసే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆంగ్ల భాష లో మెరుగ్గా ఉండేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను ముందు కూర్చోబెట్టాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, చదవడం, రాయడం వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ మన్మోహన్, ఎంఈవో మనోజ్ కుమార్, తహసీల్దార్ భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల అంకిత భావమే ఏఎమ్మార్ సంస్థ అభివృద్ధికి పునాది

### ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

### తాడిచెర్ల ఓసీపీ ఆవరణలో ఘనంగా ఏఎమ్మార్ 8 వ వార్షికోత్సవం

### క్రీడా పోటీల విజేతలకు, ఉత్తమ ఉద్యోగులకు బహుమతులు ప్రదానం




మల్హర్,నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : కార్మికులు పాటించే రక్షణ చర్యలతో పాటు, కార్మికుల నైపుణ్యాలు అంకిత భావమే సంస్థ పురోగతికి పునాది అని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ మూర్తి అన్నారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఓసిపి బొగ్గు తవ్వకాల పనులు చేపడుతున్న ఏఎమ్మార్ కంపెనీ 8 వ వార్షికోత్సవ వేడుకలను ఏఎమ్మార్ సిఎండి మహేశ్వర్ రెడ్డీ ఆదేశాల మేరకు మంగళవారం తాడిచెర్ల ఓసీపీ ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గత పదిహేను రోజులుగా కార్మికులకు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు, ఉత్తమ



ఉద్యోగులకు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కేఎస్ఎన్ మూర్తి ల చేతుల మీదుగా బహుమతులు, ప్రశాంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ప్రతి కార్మికుడు సంస్థ అభివృద్ధికి సమిష్టి లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్ , సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, ఫిట్ ఇంజనీర్ కిషన్, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు, ఏఎమ్మార్ అధికారులు విశ్వప్రసాద్, సర్వోత్తమ్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు, సూపర్వైజర్ బొబ్బిలి నరేష్, ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విజయవాడ లో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు

### మల్లెతీగ సాహిత్య సేవా ఆధ్వర్యంలో

### మాదాసు లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

వెంకటాపూర్(రామప్ప) నంబరు25 మెజర్ న్యూస్ సూర్య: ఎన్టీఆర్ జిల్లా అధికారుల సహాయ సహకారాలతో కోహాన్స్ సౌజన్యంతో ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మకత సంస్క ృతి సమితి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహించిన జాతీయ సాంస్క ృతిక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మే







ళనంలో గణపురం మండల కేంద్రానికి చెందిన మాదాసు లక్ష్మీనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. నవంబర్ 22న విజయ వాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఉత్సవ వేదిక పై మాదాసు లక్ష్మీనారాయణ 'కృత్రిమ మేధ' శీర్షికతో కవితా పఠనం చేసి ఆహుతులను ఆకర్షించి అభినందనలు పొందారు.వేదికపై నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న బిక్కి కృష్ణ , క్రిష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచంద్, విమల సాహితీ వ్యవస్థాపకులు ప్రముఖ కవి జెల్ది విద్యాధరరావు మల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ చేతుల మీదుగా ఈ సన్మానాన్ని పొందారు.

## విద్యుత్ శాఖ ఏడీఈగా ఉమారావు బాధ్యతల స్వీకరణ



వెంకటాపురం నూగూరు, నవంబర్ 25, సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కొత్త అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ బి. ఉమా రావు నియమితులయ్యారు. సోమవారం ఆయన పద్ధతిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ విభాగంలో ఏడీఈగా పనిచేసిన స్వామి రెడ్డి జనగాం కు బదిలీ అయ్యారు. కొత్త ఏడీఈగా బాధ్యతలు చేపట్టిన ఉమా రావుకు వెంకటాపురం, విద్యుత్ శాఖ ఏఈలు హనుమాన్ దాస్, హర్షద్, సిబ్బంది ఫరీద్, దిలీప్, ఫాష సహా రెండు మండలాల ఉద్యోగులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.2

## నేటి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే - చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు వరంగల్ పర్యటనను విజయ వంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపుని చ్చారు. ఉదయం 11:00 లకు హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ నెల 29 న జరిగే దీక్ష దివాస్ తో పాటు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశం లో పాల్గొననున్నట్లు చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు .పరకాల ,నడికూడ,ఆత్మకూర్ దామెర,గీసుగొండ ,సంగెం మండలాలు పరకాల మున్సిపాలిటీ,జిడబ్ల్యూ ఎం సి 15,16,17 డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ మండల,గ్రామ,డివిజన్,అనునబంధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు,కమిటీ సభ్యులు,సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపిలు, జెడ్పిటిసిలు సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మార్కెట్,సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కమిటీ సభ్యులు,పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన లక్ష్మీదేవి పేట క్రీడాకారుడు గోగు శేషు




వెంకటాపూర్ (రామప్ప) నవంబర్ 25మేజర్ న్యూస్ సూర్య: ములుగుజిల్లా కబడ్డీ అసోసియేషన్ కు చెందిన క్రీడాకారుడు గోగు శేషు జాతీయ స్థాయి కి ఎంపికైనట్లు కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, జనార్దన్ తెలిపారు. ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని సోనిపాట్ లో జరిగే 35వ జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ లో గోగు శేషు తెలంగాణ తరుపున పాల్గొంటారని పేర్కొన్నారు. గత సెప్టెంబర్ లో నిజామాబాదు జిల్లా ముప్కాల్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపిక అయినదుకు ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు అభినందనలు తెలిపారు.

# వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలి



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 25 (మేజర్ న్యూస్): ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని, రుణాలను సద్వినియోగించుకొని మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ములుగు నియోజకవర్గానికి చెందిన 9 మండలాల స్వయం సహాయక సంఘాలకు కోట్ల 26 లక్షల 76 వేల వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రారంభించి అంగరంగ వైభవంగా అమలు పరచడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలోని సగటు మహిళల ఆత్మ గౌరవంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఒక గ్రూపు సభ్యులకు 20 లక్షల రూపాయల రుణాన్ని అందించి వారిని వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. సగటు మహిళ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,

**ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ సగటు మహిళ ఆత్మగౌరవం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





నిత్యవసరాలకు అధిక వడ్డీలతో అప్పులు తీసుకొని ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని వారందరినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మహిళలపై అత్యంత నమ్మకంతో ఎలాంటి తనకా లేకుండా వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. మహిళా సంఘాలకు 2025-26 ఖరీఫ్ సీజన్ లో 60 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని వాటి ద్వారా 21,364 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేవారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దృష్ట్యా ప్రభుత్వం పెట్టుబడి సహాయం ద్వారా జిల్లాలో 1300 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలను తక్షణమే అందించగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించు కున్నారని తెలిపారు. ములుగు జిల్లాలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయగా , 2900 ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయిందని , 600 గృహాలు స్లాబ్ నిర్మాణం వరకు పూర్తి అయ్యాయని త్వరలోనే గ్రామీణ ప్రాంతంలో ఉండే నిరుపేద మహిళలు సొంతింటి కలను నెరవేర్చుకోబోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్



మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక మంత్రి ధనసరి సీతక్క, ఇతర మంత్రులు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఈ అభివృద్ధిలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ములుగు కేంద్రంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యం త్వరలోనే నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళలందరికీ సొంత ఆడబిడ్డలుగా భావిస్తున్నారని, మహిళల కష్టాలను అర్థం చేసుకొని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ఎల్డిఎం జయ ప్రకాష్, ఏపిడి శ్రీనివాస్, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్25, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు పుస్తకాలను చదవడంతోపాటు వాటిలోని అంశాలపై అవగా హన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం ఆదర్శ పాటశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తిలకించి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆలోచన శక్తిని రేకిత్తిస్తాయన్నారు. విద్యార్థులు పాఠశాలలో చదువుకుం టున్న క్రమంలో బట్టి పద్ధతిని వీడాలని సూచించారు. పుస్తకాలు చదవడం, రాయడం మాత్రమే కాకుండా అందులోని విషయ పరిజ్ఞానంపై అవగాహ న పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తర్కికంగా ఆలోచించుటకు కొత్త ఆలోచనలు, పరిష్కారాలు లేదా పద్ధతులను సృష్టించడానికి పెంచు కొనుటకు ఇలాంటి ప్రదర్శనలు దోహద పడతాయని తెలిపారు.రాష్ట్ర, జాతీయ స్థాయిలో స్థానం సంపాదించేలా ప్రయత్నం చేయాలని, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించు కోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ఎగ్జిబిట్లపై పరిశోదన పద్దతులను విద్యార్థులను అడిగి వారి యొక్క వివరణను పరిశీలించి అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తి ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు ఈ ప్రదర్శన లో 85 ఇన్ స్ప్రైర్, 230 బాల వైజ్ఞానిక పాల్గొన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, వివిధ పాటశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం**

**జిల్లాలో 6107 మహిళా సంఘాల కు**

**3.20 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి (మొగుళ్ళ పల్లి ) నవంబర్ 25 మేజర్ న్యూస్: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్స్ లో నియోజ కవర్గ పరిధిలోని మండలాల స్వయం సహాయక సంఘాల మహిళలకుగ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాలు వడ్డీ రాయితీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరిననాటి నుంచి మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళ క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక కార్య క్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మండలంలో మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని వివో సంఘాలకు అప్పగిస్తే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేస్తామని దాని ద్వారా మహిళలకు ఆదా యం సమకూరుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును ఆసరాగా చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 58 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, 4 లక్షల 70 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి నూనె తీసే పరిశ్రమ అలాగే పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. దున్నుకునే రైతులకు



భూమి హక్కులు కల్పించేందుకు భూ భారతి చట్టం తెచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాడు ఇందిరాగాంధీ 20 సూత్రాలు పథకాన్ని అమలు చేశారని అలాంటి ఉక్కు మహిళ ఇందిరమ్మను స్ఫూర్తితో తీసుకొని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. 52 కోట్లతో రైతులు పొలాలకు వెళ్లేందుకు రహదారి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 6107 మహిళా సంఘాల సభ్యులకు 3.20 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇది చాలా మంచి కార్యక్రమమని మహిళలు అవగాహన కలిగి ఉండి అభివృద్ధి సాధించాలని సూచించారు. అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు ద్వారా 12 కోట్ల రూపాయలు పనులు పాఠశాలల్లో చేపించినట్లు తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని వేళల కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మహిళలు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆయన సూచించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, డిసిసిబి చైర్మన్ నరసింహారావు, జిల్లా, మండల సమాఖ్యల చైర్మన్లు,కార్యదర్శులు, డిపిఎంలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు తలుచుకుంటే సాధ్యం కానిది లేదు

### మహిళసంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య,

### మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య):మహిళలు తలుచుకుంటే సాధ్యం కానిది లేదని ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు బ్యాంక్ రుణాలపై వడ్డీ రాయితీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు సంబందించిన 8178 మహిళా సంఘాలకు 17కోట్ల 36లక్షల బ్యాంక్ లింకేజి రుణాల వడ్డీ రాయితీ చెక్కులను ఆయా మండల సమాఖ్యలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళలు ఏ పని చేసినా చిత్తశుద్ధితో చేస్తారని అందుకే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ రిజ్వాన్ భాష , స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మహిళలు కుటుంబం గురించే ఎక్కువగా ఆలోచిస్తారని, ఓర్పుతో కుటుంబ బాధ్యతలు నేరవేరుస్తారని అన్నారు. మహిళల ఆశీర్వాదంతోనే కుటుంబాలు అయినా, ప్రభుత్వాలు అయినా నిలబడుతాయాని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి తోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో మహిళా సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు.



తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులందరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక అన్నలా ఆడబిడ్డల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అందుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుతున్నట్లు వెల్లడించారు. ప్రోత్సాహం అందిస్తే మహిళలు ఏదైనా సాధించగలరని తెలిపారు. నియోజకవర్గ మహిళలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.మహిళలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డివో వసంత, ఆర్డివో డిఎస్ వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,హౌసింగ్ డీఈ చంద్ర శేఖర్,ఏపీఎం ప్రసాద్,మహిళ అధ్యక్షురాలు భేతి మంజుల, డిపిఎంలు, ఎపిఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### వడ్డీ లేని రూ.2 కోట్ల 70 లక్షల 195 చెక్ పంపిణి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య): మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ పట్టణంలోని గిరిజన భవన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగింది.అనంతరం వడ్డీ లేని రుణాలు 2 కోట్ల 70 లక్షల 195 రూపాయల చెక్ పంపిణీ చేశారు. ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఎహ్ఓ మరియన్న, మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప, కవిత, ట్రేని డిప్యూటీ కలెక్టర్ ఐతు నితీష్ కుమార్, స్థానిక తహసీల్దార్ రాజేశ్వరరావు, రఘుపతి రెడ్డి, స్వయం సహాయక సంఘాలకు మహిళా సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్

ములుగు క్రైమ్, నవంబర్ 25: (మేజర్ న్యూస్ సూర్య ): మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కు నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ రామ్ నాథ్ కేకన్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ను మర్యాదక పూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు. అనంతరం కలెక్టర్ ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పి వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు జరిగే మహా జాతర విజయవంతం పై చర్చించారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం

### ప్రధాన ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### రూ.3.40 కోట్లతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని

### ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 25 మేజర్ న్యూస్: ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేయడం జరిగిందని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రూ.3.40 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అధునాతన సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లాతో పాటు పొరుగున ఉన్న సిరొంచ ప్రాంతం నుండి కూడా ప్రజలు వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారని, ఏదైన ప్రమాదం జరిగితే ప్రజలు వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు సిటీ స్కాన్ సేవలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆసుపత్రిలో ఇప్పటికే వెంటిలేటర్లు, సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామని, త్వరలో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 203





పోస్టులు మంజూరు చేయించామని, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి కూడా కృషి చేస్తున్నామన్నారు.గతంలో నెలకు 50 నుండి 100 వరకు మాత్రమే ప్రసవాలు జరిగేవని, నేడు అవి 800 వరకు పెరిగాయని తెలిపారు. అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ఇంకా అవసరమైన వైద్యుల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈసీఐఎల్ సీఎస్ఆర్ నిధులతో సీమెన్స్ సంస్థ ద్వారా అత్యాధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలు స్కానింగ్ సేవల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ఆసుపత్రిలోనే నాణ్యమైన సేవలు పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరిన్టెండెంట్ డా రాజేంద్ర ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

### టీబీ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ న్యూ శాయంపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ న్యూ శాయంపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ నమోదు, ఫార్మసీ, ఆరోగ్య మహిళా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంత జనాభా ఉంటుంది, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారు, స్క్రీనింగ్ ఎంత మందికి చేశారు, ఇంకా ఎంత మందికి చేయించాల్సి ఉంది, ఎక్స్ రే పరీక్షలు, శాంపిల్స్ ఎంత మందికి చేయించారు, టెస్టు లు చేస్తున్నారా అని కలెక్టర్ అడుగగా వైద్యులు, సిబ్బంది వివరాలను తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, స్టోర్ రూమ్, థియేటర్, ఫిమేల్ వార్డు, ఫార్మసీ గదులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో భవనం పునరుద్దరణ పనులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ఎలా నిర్వహిస్తున్నారనే వివరాలు వైద్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ టీబీ నియంత్రణకు వైద్యులు, సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టెస్టు లు, ఇతర పరీక్షలను నిర్వహించి వారికి సరైన మందులు, పౌష్టిక ఆహారం, ఆరోగ్య జాగ్రత్తలు పాటించి కోలుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా వైద్య సేవల నిమిత్తం అక్కడికి వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడి వైద్య సదుపాయాలు ఎలా ఉంటున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, న్యూ శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, కాజీపేట తహసిల్దార్ భావ్ సింగ్, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.





# మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ రుణాలు

### మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### వడ్డీ లేని రుణాలు 48 కోట్ల 89 లక్షల ముప్పై తొమ్మిది వేలు పంపిణి

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కురవి), నవంబర్25, మేజర్ న్యూస్ (సూర్య): మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ రుణాలు అందజేస్తున్నట్లు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం వడ్డీ లేని రుణాలు 48 కోట్ల 89 లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.కాంపెల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చింతపల్లి మరియు కందికొండ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలు అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారి వర్గాలకు సూచించారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, బస్తాలు, గోడౌన్ సౌకర్యాలు లాంటి అంశాలు పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ వెంకటేశ్వర్లు, కురవి,సీరోలు తహసిల్దార్ పున్నం చందర్, విజయ, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.





## ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 25 (మేజర్ న్యూస్): టాస్క్ ఆధ్వర్యంలో టెలి పర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలను ములుగు జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాస్క్ కేంద్రం ఆధ్వర్యంలో టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలను 2024 - 25 సంవత్సరం లో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువత అర్హులని తెలిపారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని , ఆసక్తిగల యువత 9618449360 నెంబర్ ద్వారా లేదా పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు డిసెంబర్ 1న ములుగు రీజినల్ సెంటర్ నందు సెలక్షన్ నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులకు తొమ్మిది రోజులపాటు శిక్షణ అందించబ డుతుందని అనంతరం టెలి పర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 20వేల రూపాయల వరకు వేతనంతో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని, ములుగు జిల్లా యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 25 మేజర్ న్యూస్: ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయం లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గాంధీ నగర్లోని 16 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి లబ్ధిదారులకు గృహాల కేటాయింపు ధ్రువపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారులు గృహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గృహ ప్రవేశ కార్యక్రమాలకు తాను స్వయంగా హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, డీఈ శ్రీకాంత్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది**

**మహిళా ఆర్థిక అభివృద్ధి ద్వేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది**

**వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు హాసన్పర్తి మండలాల 1,111 స్వయం సహాయక సంఘాలకు రూ. 2 కోట్ల 6లక్ష 79వేల రూపాయలు చెక్కులను పంపిణీ**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తాము అధికారం లోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే అధికార క్యాంప్ కార్యాలయ ఆవరణలో పర్వతగిరి,వర్ధన్నపేట, ఐనవోలు , హాసన్ పర్తి మండలాలకు చెందిన మహిళ సంఘాలకు ఇందిరమ్మ స్వయం సహాయక వడ్డీలేని రుణాల చెక్కులను మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య శారద, తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా నిలబెట్టడం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ, వాటికి వడ్డీ భారం లేకుండా ప్రభుత్వం తరపునే వడ్డీలను చెల్లించడం కొనసాగుతోందని తెలిపారు. తాజాగా రూ.304 కోట్ల వడ్డీలను చెల్లించినట్టు పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకు గ్రామీణ సంఘాలకు రూ. 1,118 కోట్ల వడ్డీ రహిత రుణాలు చేరాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ఆడబిడ్డల ఆర్థిక భద్రత కోసం వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తూ, వారి అభివృద్ధికి దారితీసే పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. మహిళలపై వడ్డీల భారం లేకుండా ప్రభుత్వమే వాటిని భరిస్తోందని, మహిళల సాధికారతను శాశ్వతంగా నిలబెట్టే విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన రూ.3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందని, స్వయం సహాయక మహిళలు కష్టపడి పొదుపుగా పెట్టుకున్న అభయహస్తం నిధులను కూడా కాజేసిందని గుర్తు చేశారు. మహిళల కష్టాన్ని దోచుకున్న బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కే



లేదని పేర్కొన్నారు. కేటీఆర్, హరీష్ రావులు చేసిన అక్రమాలపై వారి ఇంటి ఆడబిడ్డ కవితనే స్వయంగా ప్రశ్నిస్తుందన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, మా అమ్మ నన్ను అనునిత్యం చదువుకో అని ప్రోత్సహించేవారని, మా అమ్మ ప్రోత్సాహం వల్లనే ఇప్పుడు నేను మీ అందరి మధ్య ఉన్నానని, మహిళ తలుచుకుంటే కుటుంబం బాగుపడుతుందన్నారు . మామునూరు ఎయిర్ పోర్ట్ తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ప్రజా ప్రతినిధులుగా రాణించాలని, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కడితే అది కూలేశ్వరం అయ్యిందని, పదేళ్లు మీరు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. . ఓరుగల్లు నారి శక్తికి ప్రతికని, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు మహిళలే అని, వరంగల్ ఎంపీ, మేయర్ పదవుల్లో కూడా మహిళలే రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి, సంబంధిత అధికారులు,మహిళ సంఘం సభ్యులు,ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలి

**ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి**

**పెండింగ్ కేసులపై ఆరా తీసిన జిల్లా ఎస్పీ**

**జిల్లా ఎస్పీ డా.శబరీష్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య ):రాబోయే గ్రామపంచాయితీ ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ డా.శబరీష్ సూచించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా శబరీష్ మహబూబాబాద్ జిల్లా పరిధిలోని సీరోల్, మరిపెడ సర్కిల్, మరిపెడ పోలీస్ స్టేషన్ను సందర్శించారు.మరిపెడ కొత్త పోలీస్ భవన నిర్మాణ పనులు పరిశీలించారు.ఆయా పోలీస్ స్టేషన్స్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరల గురించి పెండింగ్ కేసుల గురించి వివరాలు ఆరాతీశారు. బౌగోలిక మ్యాప్ ద్వారా మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి అని విలేజ్ పోలీస్ ఆఫీసర్ [illegible] ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యత్మక గ్రామాల గురించి అడిగి శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాల వివరాలు వాటి పనితీరు తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం పలు రికార్డులను, ఫైల్లను పరిశీలించి సూచనలు చేసారు.సిబ్బందితో మాట్లాడి వారికీ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ద వాహించాలని అన్నారు. ఎస్పీ వెంట మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్, మరిపెడ ఎస్.ఐ విరభద్రం, సీరోల్ ఎస్.ఐ సంతోష్ అధికారులు సిబ్బంది ఉన్నారు.






**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను**

## వెంటనే అమలు చేయాలి

హనుమకొండ, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను, వరంగల్ రైతు డిక్లరేషన్ను విస్మరించిందని నిరసిస్తూ, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హను మకొండ, బాలసముద్రంలోని ఏకశిలా పార్క్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన 'మహా రైతు దీక్ష'నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మీ నర్సయ్య హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రైతులకు ఎన్నో మాయమాటలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అన్నదాతలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. ఇప్పటికీ రుణమాఫీ కాని అర్హులైన రైతులందరికీ వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీని ఏకకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా, ఎకరాకు రూ. 15 వేల చొప్పున రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'వరంగల్ రైతు డిక్లరేషన్'ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 'ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన'ను వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని పేర్కొ న్నారు. రైతులకు క్వింటాల్కు రూ. 500 బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని,ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు న్యాయం చేయకపోతే, రైతుల పక్షాన బిజెపి పోరాటా న్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డా. రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, నాయకులు రావు పద్మ రెడ్డి, డా. కాళి ప్రసాద్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి,గోలి మధుసూదన్ రెడ్డి, ముల్లాడి తిరుపతి రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, దొంతి దేవేందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగంపై ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఫోకస్



**గత ప్రభుత్వంలో శిలాఫలకాలు వేశారే తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదు**

**ప్రజా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి**

**వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుంది**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: విద్య, వైద్య రంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, వంద పడకల ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజల కళ అని, అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద వంద పడకల ఆసుపత్రి పనులను చేపడుతున్నామని, వీలైనంత త్వరగా ఆసుపత్రి పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తెలిపారు. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంగళవారం సుమారు రూ. 28 కోట్ల నిధులతో నిర్మించబడనున్న ఆసుపత్రికి భూమిపూజను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేట అభివృద్ధికి నోచుకోలేదని, గత ప్రభుత్వంలో శిలాఫలకాలు వేశారే తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రజా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. త్వరలోనే మున్సిఫ్ కోర్టు ప్రారంభమవుతుందని, కోర్టు ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలకు హనుమకొండకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్యం, క్రీడారంగ బలోపేతంపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, త్వరలోనే నియోజకవర్గానికి స్టేడియం



మంజూరు అవుతుందన్నారు. ఇటీవలే వరంగల్ జిల్లా కలెక్టర్ జల సంరక్షణలో అవార్డును అందుకున్నారని, కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మహిళా కలెక్టర్ అయిన అనునిత్యం ప్రజల్లో ఉంటూ మెరుగ్గా పనిచేస్తున్నారని, వరంగల్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, పిల్లల వైద్య సేవలు వంటి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. అంబులెన్స్ సేవలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుంది. ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తాం అన్నారు.

ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ.... వర్ధన్నపేట నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఎంజీఎం ఆస్పత్రిపై భారం తగ్గుతుందని, 1-2 సంవత్సరాలు ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రస్తుతం 300, 400 ఓపి పేషెంట్లు వస్తున్నారని, భవిష్యత్తులో ఓపీ పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, మెడికల్ హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి, వరంగల్ జిల్లా డి ఎం హెచ్ వో సాంబ శివరావు, డి సి హెచ్ రామ్మూర్తి, సూపరిడెంట్ నరసింహ స్వామి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ రాయితీ రుణాల పంపిణీ**


**ప్రతి మహిళ పరకాల డైరీలో భాగస్వామ్యం కావాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల ,నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇందిరా మహిళా శక్తి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూడు దఫాలుగా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పుడు నాలుగో సారి ఇస్తున్నామన్నారు. ఏట 25వేల కోట్లకు తగ్గకుండా, వడ్డే లేని రుణాలు ఇస్తూ ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు



చెల్లించాల్సిన 3వేల5 వందల కోట్ల వడ్డీ సొమ్మును ఎగవేసిందన్నారు. 4 విడుతలలో వడ్డీ లేని రుణాలు 14 కోట్లు పంపిణీ చేశామని, 28,880 మంది పరకాల నియోజకవర్గం మహిళలు లబ్ధి పొందారున్నారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వం, మహిళల స్వావలంబనను పెంపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








# కొనుగోలు ఆలస్యం కాకూడదు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: చిల్పూర్ మండలం రాజవరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ఞ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా నిర్వాహకులు రిజిస్టర్ లను సరిగ్గా మెయింటైన్ చేస్తున్నారా లేదా అని కలెక్టర్ చెక్ చేశారు.కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తేమ శాతాం రాగానే కొనుగోలు చేయాలని వెంటనే ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు.వెంటనే ట్యాబ్ లో ఎంట్రీ చేసి రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతా లోకి నగదు జమ అయ్యేలా చూడాలన్నారు.ఇప్పటివరకు 1644 మంది రైతులకు 3.21 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు క్రెడిట్ అయ్యాయన్నారు. కార్యక్రమం లో మండల తహసీల్దార్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను

# రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

### ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల నిరంతరం పోరాటం

### స్టేట్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నరిగే రమేష్

### ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజు





కన్నాయిగూడెం, నవంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో మంగళవారం రోజున స్టేట్ టీచర్స్ యూనియన్ (ఖీఖీ) కన్నాయిగూడెం మండల అధ్యక్షులు నరిగే రమేష్, ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజు 2008- కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై పత్రికా ప్రకటన విడుదల చేశారు.2008 లో డీఎస్సీ పరీక్షలు రాసి, మంచి మార్కులు సాధించి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం 70శాతం డీఈడీ, బీఈడీ అభ్యర్థులతో ఎస్జీటీ ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ, 30శాతం డీఈడీ అభ్యర్థులతో ఎస్జీటీ ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ నిర్ణయంతో నష్టపోయిన డీఎస్సీ - 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అప్పటి రిజర్వేషన్ నిర్ణయం వలన నష్టపోయిన డీఎస్సీ - 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు న్యాయం జరిగేంత వరకు స్టేట్ టీచర్స్ యూనియన్ (ఖీఖీ ) వివిధ రూపాలలో పోరాటం చేస్తుందని అన్నారు. కోర్టు తీర్పు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా డీఎస్సీ -2008 అభ్యర్థులకు అవకాశం కల్పించినప్పటికీ, ప్రతి నెల వేతనాలు అందక ఉపాధ్యాయులు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా నియమించబడిన 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, ప్రతి నెల 1వ తారీకు రోజున జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరంలో 12 నెలల కాలానికి జీతం మంజూరు చేయాలని అన్నారు. డీఎస్సీ - 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయుల అన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు నరిగే రమేష్, కందుకూరి రాజు డిమాండ్ చేశారు.



## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ ఎంపీటీసీ



కాళేశ్వరం నవంబర్ 25మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపా లపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజ్ , టాక్టర్ యూని యన్ సభ్యులు హరిత హోటల్లో శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





## బాధితులకు మొబైల్ ఫోన్లను అప్పగించిన సీఐ

చిట్యాల, నవంబర్ 25 మేజర్ న్యూస్: మండలంలోని అందుకుతండ గ్రామానికి చెందిన గోపాల్, గద్దర్ అనే వ్యక్తులు రెండు నెలల క్రతం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి మంగళవారం బాధితులకు సీఐ దగ్గు మల్లేష్ అందజేశారు. నెల రోజుల క్రితం అందుకుతండ గ్రామానికి చెందిన బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ మొబైల్ ఫోన్ల వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి లోకేషన్ ఆధారంగా గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసి మంగళవారం ఇద్దరు బాధితులకు చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ అందజేశారు.

# ఇంటింటికి ఇందిరమ్మ చీరల పంపిణీ

### యువజన కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్

కాటారం, నవంబర్ 25, మేజర్ సూర్య న్యూస్: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇంటింటికి ఇందిరమ్మ చీరలను అందించడం జరుగుతుందని మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ అన్నారు. ఇందిరమ్మ చీరలను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాటారం మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో చీరల కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీమల సందీప్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు మార్గదర్శకాల మేరకు ఇంటింటికి ఇందిరమ్మ చీరలకు పంపిణీ కార్యక్రమం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దీక్ష కంకణ బద్ధులై చేపడుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో మహిళలను పట్టించుకున్న దాఖలు లేవని సందీప్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అమలు చేసి ప్రజల నుంచి జేజేలు పొందుతున్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని ఆయన అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది అని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి ఇంటికి ఇందిరమ్మ చీరలు అందిస్తామని, ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని, అనంతరం తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 సంవత్సరాలు నిండిన



ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందిస్తామని చీమల సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి, ఓబిసి మండల అధ్యక్షుడు కొట్టే ప్రభాకర్, మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అజీజ్, గోనె శ్రీనివాస్, ఎండి బషీర్ ఖాన్, కొమురయ్య యాదవ్, తిరుపతి, ఆడవాల సమ్మయ్య, జాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురేయాలి



## అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## అభివృద్ధి పేరుతో బిఆర్ఎస్ దోపిడి

## పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి

### మనుగొండ గ్రామ మహిళా సంఘాలతో ఎమ్మెల్యే సమావేశం

గీసుగొండ నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గీసుగోండ మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులు,గ్రామ ప్రజలతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకురాగా త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.చెప్పిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంచేలంచలుగా నెరవేరుస్తుందని బిఆర్ఎస్ గత ప్రతి సంవత్సరాల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని, అభివృద్ధి ముసుగులో దోచుకున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరవేయాలని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సౌజన్య,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,కొమ్ము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## మండల వ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

## మాజీ సర్పంచ్ ఇర్పా సునీల్ దొర



తాడ్వాయి నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : ప్రజా ప్రభుత్వంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పిట వేస్తుందని మాజీ సర్పంచ్ సునీల్ దొర అన్నారు. మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు మహిళలకు స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.తాడ్వాయి, కామారం,ఊరట్టం,నార్లాపూర్, కాల్వపల్లి, ఏలుబాక,పడిగా పూర్, మేడారం తదితర గ్రామాలలో మహిళలకు ఆయా గ్రామాల గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సంఘాల సభ్యులకు మొదట చీరలను అభ్యర్థి చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి దానసరి అనసూయ సీతక్క అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు స్థానిగ్రామైక్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొట్టెం మల్లికాంబ, బంగారి మానస, తో పాటు మహిళలు పాల్గొన్నారు.




# క్రికెట్ క్రీడాకారులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం

## క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంజ సూర్య

ములుగు రూరల్, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలోని యువత క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని, క్రికెట్ క్రీడాకారులకు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంజ సూర్య రామ్ అన్నారు. టీం సూర్య ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ములుగు మండలం జాకారం గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ ఉమ్మడి జిల్లాల టి20 క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలలో 15రోజులపాటు 16టీంలతో క్రీడలు నిర్వహించారు. సోమవారం రాత్రి ఫైనల్ పోటీలు జరగగా భద్రదాద్రి కొత్తగూడెంకు చెందిన రుద్ర లెవెన్ టీం విన్నర్ గా నిలిచింది. వరంగల్ తోటా లయన్స్ టీం రన్నర్స్ గా నిలిచారు. ములుగుకు చెందిన బండారు వెంకటరత్నమ్మ, బండారు గురునాథంల స్మారకార్థం మొదటి బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సూర్య మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ ద్వారా ములుగు జిల్లా క్రికెట్ కు ఎంతో సహకారం లభిస్తుందన్నారు. క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందు వరుసలో ఉన్నారని కొనియాడారు. గెలుపోటములను సహజంగా తీసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎస్ కోచ్ పైడిమల్ల దిలీప్ నేత్రగౌడ్, రంజిత్ కుమార్, కిరణ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళా జాత




మల్హార్, నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం వారిచే కళా జాత ప్రదర్శన మలహార్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల జరిగింది. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం కళాశాలలోని విద్యార్థులకు చదువు విలువ, గొప్పతనం గురించి అలాగే విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలను అలవాటు చేసుకొని వాటికీ బానిసలు కావద్దని చక్కటి ఆరోగ్యంతో అందమైన భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని, బాల్య వివాహాలు చేసుకోవద్దని బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే కష్టాలు, అనర్థాలు, నష్టాల గురించి తమ మాటలు, పాటల ద్వారా చక్కని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ విజయదేవి మాట్లాడారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెగ్గం శిరీష వారి సంస్కృతిక కళాబృందం, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల విడతల వారీ వివరాలు ఇలా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఈనెల 20న రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపిన ప్రతిపాదనలో, జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు (3 దశల్లో) నిర్వహించేందుకు వివరాలను అందించారు.మహబూబాబాద్ జిల్లాలో వార్డు సభ్యుల రిజర్వేషన్ల స్థానాలను ఖరారు చేస్తూ గెజిట్ జారీ చేశారు మొత్తం 482 పంచాయతీలలో 4110 వార్డులకు గాను రిజర్వేషన్లు ప్రకటించారు. మొదటి విడత మొత్తం155 గ్రామపంచా యతీలకు గాను మొత్తం వార్డులు 1338 ఉన్నాయి.గూడూరు మండలం: 41 గ్రామాలు,354 వార్డులు, ఇనుగుర్తి మండలం 13 గ్రామాలు,112 వార్డులు,కేసముద్రం మండలంలో 29 గ్రామాలు, 254వార్డులు, మహబూబాబాద్ మండలంలో 41గ్రామాలు, 338 వార్డులు, నెల్లికుదురు మండలంలో31 గ్రామాలు,280వార్డలు ఉన్నాయి.

### రెండవ విడత లో జరిగే ఎన్నికల వివరాలు..

మొత్తం గ్రామపంచాయతీలు 158, మొత్తం వార్డులు1360 ఉన్నాయి. బయ్యారం మండలం 29 గ్రామాలు, 252 వార్డులు,చిన్నగూడూరు మండలంలో 11 గ్రామాలు,96 వార్డులు,దంతాలపల్లి మం డలంలో 18గ్రామాలు,166వార్డులు,గార్ల మండలంలో 20 గ్రామాలు,184 వార్డులు, నర్సిం హులపేట మండలం 23 గ్రామాలు,194 వార్డులు, పెద్దవంగర మండలం 26 గ్రామాలు, 192వా ర్డులు తొర్రూర్ మండలంలో 31 గ్రామాలు,276 వార్డులు ఉన్నాయి.

### మూడవ విడత

మొత్తం గ్రామపంచాయతీలు 169, మొత్తం వార్డులు1412 ఉన్నాయి. డోర్నకల్ మండలంలో 26 గ్రామాలు, 218 వార్డులు,గంగారం మండలం లో 12 గ్రామాలు,100 వార్డులు, కొత్తగూ డమండలంలో 24 గ్రామాలు,202 వార్డులు,కురవి మండలం లో 41గ్రామాలు,344 వార్డులు,మరిపెడ మండలం లో 48 గ్రామాలు, 396 వార్డులు, సీరోల్ మండలంలో 18 గ్రామాలు, 152 వార్డులు ఉన్నాయి.జిల్లా మొత్తం గ్రామ పంచాయతీలు 482 గాను వార్డులు 4110 లలో ఎన్నికలు జరగనున్నాయి. మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి డిసెంబర్ 11వ తేదీన తొలి విడత, డిసెంబర్ 14వ తేదీన రెండో విడత,డిసెంబర్ 17వ తేదీన మూడో విడత ఎన్నికలు నిర్వహించనున్నారు. నామినేషనల్ తేదీలు మొదటి విడత నామినేషన్ నవంబర్ 27వ తేదీ నుండి,రెండవ విడత నామినేషన్ నవంబర్ 30వ తేదీ నుండి, మూడవ విడత నామినేషన్ డిసెంబర్ 3వ తేదీ నుండి మొదలు కానుంది.

# విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలి

## డీఈఓ - రంగయ్య నాయుడు



వరంగల్ నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా మెలగాలని వరంగల్ డీఈఓ రంగయ్య నాయుడు అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇటీవల ఎన్నికైన 34మంది పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం జిహెచ్ఎస్ రంగశాయిపేటలో మంగళవారం ప్రారంభమైంది.వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ కోర్స్ డైరెక్టర్ గా నిర్వహిస్తున్న ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చిన్న పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలని,వారికి ప్రభుత్వం నుంచి విద్యార్థులకు క్రీడా,బోధన సామాగ్రి పంపిణీ చేయబడుతుందని వీటిని ఉపయోగించి విద్యార్థుల్లో ఆసక్తికరంగా బోధనాభ్యాసన కృత్యాలను నిర్వహించాలని కోరారు. కోర్స్ డైరెక్టర్,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి తేజ మాట్లాడుతూ, ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా అవగాహన చేసుకొని మంచి తర్ఫీదును పొంది పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో కృత్యాధార బోధన విధానంలో ఆటల పాటలతో బోధించాలని అన్నారు.ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఆయాల నియామకం జరిగిందని,వారు అన్ని విధాల సహకరిస్తారని చెప్పారు. త్వరలోనే ఈసీసీఈ కేంద్రాలు ప్రారంభమైన పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు కూడా సమావేశం నిర్వహించి వారికి ఈ పాఠశాలల నిర్వహణ విధానం పై అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎస్ రంగసాయిపేట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఏవిఆర్ చార్యులు, టి.శ్రీధర్ గౌడ్,బి.రాయపరెడ్డి, సిహెచ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ



వెంకటాపూర్ (రామప్ప) నవంబర్ 25మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం సెర్ప్ సిసి బానోత్ జ్యోతి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా సిసి బానోత్ జ్యోతి మాట్లాడుతూ.గ్రామ స్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్య క్రమాలను ప్రతి లబ్దిదారుకు చేరేలా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామా జికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత శక్తివంతంగా నిలవాలనే లక్ష్యంతో ఇలాంటి పంపిణీ కార్యక్రమాలు కొన సాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో ఓబీ,విఓఏలు,గ్రామ పెద్దలు,మహిళా సంఘాలు,నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో భారీగా చేరికలు




జేడి మల్లంపల్లి నవంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య) మల్లంపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మంగళవారం మండల నాయకుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరిన గుండెబోయిన రవి యాదవ్ గారు వారిని ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు అలాగే గుండెబోయిన రవి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతిపేద మధ్యతరగతి ప్రజలకు అందే విధంగా అమలు చేస్తున్న పథకాలను చూసి ఆకర్షితుడై ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది అలాగే ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం గారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గారి పాలన సుపరిపాలనగా పేరుపొంది డబ్బులు ఇంజన్ సర్కార్ను రావాలని ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా అవతరించి రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీ జెండా ఎగిరే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడై పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్ గారు గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ గారు జిల్లా ఉపాధ్యక్షులు జనకాల కృష్ణాకర్ గారు ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకన్న గారు ములుగు మండల మాజీ అధ్యక్షులు గాదన్ కుమార్ గారు బీజేవైఎం ములుగు జిల్లా జనరల్ సెక్రెటరీ కత్తి హరీష్ గౌడ్ బైక్ అని మహేందర్ యాదవ్ గొట్టిముక్కుల రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరాలయంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు

కాళేశ్వరం నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం కాళేశ్వరం లో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా బుధవారం రోజున ఉదయం 10 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకము అలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడనున్నాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ తెలిపారు.భక్తులు గ్రామస్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.




## యువత పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా ఎదగాలి

### జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి

కాటారం, నవంబర్ 25, మేజర్ సూర్య న్యూస్: యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పరిశ్రమలు స్థాపించి, ఆర్థికంగా అందనంత ఎత్తుకు ఎదగాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుమారు 78 మంది నిరుద్యోగ యువతకు పరిశ్రమల స్థాపన రుణాల పంపిణీ తదితర అంశాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యువత నిరుద్యోగంతో నిరాశపడకుండా, ఉపాధి మార్గాల నుంచు కొని జీవితాలను మార్గదర్శకంగా మలుచుకోవాలని అన్నారు. పరిశ్రమల స్థాపనకు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది, సబ్సిడీ పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అడ్డూరి బాబు మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలతో, సేవ భావంతో, కుటుంబ పోషణ సమాజ నిర్మాణంలో భాగంగా చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు సంకల్పించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిటైర్డ్ కెవిఐపి జాయింట్ డైరెక్టర్ అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ ఎం ఎస్ ఎం జిల్లా మేనేజర్ ఆతుకూరి వెన్నెల, అసిస్టెంట్ మేనేజర్ జాడి నరేందర్, స్వయం సహాయక సంఘాల రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ తదితరు పాల్గొన్నారు.

## ఏడీఈగా సుందర కుమార్ బాధ్యతల స్వీకరణ



చిట్యాల, నవంబర్ 25 మేజర్ న్యూస్: విద్యుత్ శాఖ చిట్యాల ఏడీఈగా పీ సుందర కుమార్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇన్ చార్జి ఏడిఈ గా విధులు నిర్వహిస్తున్న దాసరి శ్రీనివాస్ స్థానంలో ఖమ్మం జిల్లా వైరాలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న సుందరకుమార్ ను ప్రమోషన్ మీద చిట్యాల ఏడీఈగా జిల్లా అధికారులు నియమించారు. ఇటీవల ఇన్ చార్జ్ ఏడీఈగా బాధ్యతలను స్వీకరించి విధులు నిర్వర్తించిన దాసరి శ్రీనివాస్ భూపాలపల్లి సర్కిల్ కన్స్ట్రక్షన్ కు అధికారులు బదిలీ చేశారు. మంగళవారం చిట్యాల సబ్ డివిజనల్ అధికారి గా సుందర కుమార్ బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ శాఖ ఏడిగా బాధ్యతలు స్వీకరించిన సుందర కుమార్ ను ఏఈలు చంద్రశేఖర్, సందీప్ కుమార్, సబ్ ఇంజనీర్లు వెంకట్, సుమంత్, శ్రీనివాస్, విద్యుత్ శాఖ సిబ్బంది శాలువాతో సత్కరించారు.

## లక్నవరం తైబందీ వెంటనే ప్రకటించాలి



గోవిందరావుపేట, నవంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య): లక్నవరం తైబందని అధికారులు వెంటనే ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పసర గ్రామంలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ లక్నవరం చెరువు కింద తైబందిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరము లక్నవరం చెరువు కింద అధిక వర్షాలతో పంట దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయని ఎకరాకు 20 బస్తాలు కూడా అంటే 14,15 కింటాలు రావడంలేదని పేర్కొన్నారు గత సంవత్సరం రబీలో వడగండ్ల వాళ్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.ఇప్పటికే చెరువులో నీరు 33 ఫీట్లు నీరు నిల్వ ఉన్నాయి. ఈ సంవత్సరము సుమారు 6,500 ఎకరాల దాకా ఇచ్చే అవకాశం ఉన్నది. తైబంది ముందుగా ప్రకటిస్తే రైతులు అందుకు అనుగుణంగా రబీ సీజన్లో రైతులు పనులకు సిద్ధమవుతారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే లక్నవరం టైబంది వెంటనే ప్రకటించాలని రంగాపురం, కోట, శ్రీరామ్ పతి కాలువల పూర్తి ఆయకట్టుకు నీరందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుండు రామస్వామి, కాప కోటేశ్వరరావు, సామ శ్రీనివాస్ రెడ్డి, ఖ్యాతం సూర్యనారాయణ, బానోతు మంక్తియా నాయక్, కన్నోజు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో విషాదం



నర్సంపేట నవంబర్25 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి పుట్టిన రోజు నాడే మృత్యువు ఒడికి చేరిన ప్రత్యుష అనే 7 నెలల గర్భిణిమహిళా. ఇంటి ఆవరణలో ఆరేసిన బట్టలు తీస్తుండగా విద్యుత్ షాక్తో మృతి చెందిన ప్రత్యూష. షాక్కు గురైన మహిళను స్థానికులు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది.ప్రత్యుష అక్కడికక్కడే మృతిచెందింది.

# ప్రజల ఆశలు నెరవేర్చటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



రూ.300 లక్షలతో ప్రజల కల సాకారమైంది

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

సుల్తాన్పూర్, జమ్షెడ్ బేగ్పేట్ గ్రామాల మధ్య బ్రిడ్జి ప్రారంభం

కొత్తపల్లిగోరి(రేగొండ), నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల ఆశలు నెరవేర్చటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రూ.300 లక్షల నిధులతో ఎన్నో ఏళ్ల నాటి ప్రజల కల సాకారమైందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ఘట్టం నెలకొంది. కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్పూర్ - జమ్షెడ్ బేగ్పేట్ గ్రామాల మధ్య రూ.300 లక్షల వ్యయంతో





నిర్మించిన నూతన బ్రిడ్జిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల మధ్య రాకపోకలకు కొత్త ఊపునిస్తున్న ఈ బ్రిడ్జి, స్థానిక ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న అవసరాన్ని తీర్చిందన్నారు. వ్యవసాయ పనులు, మార్కెట్కు రవాణా, విద్యార్థుల ప్రయాణం వంటి అన్ని రంగాల్లో ఈ వంతెన ప్రజలకు ఎంతగానో ఉపయుక్తం కానుందన్నారు. ప్రజల ఆశలు అభిలాషలు నెరవేర్చటమే తమ ప్రభుత్వ ధ్యేయమని, ఇలాంటి అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, ఎంఆర్వో లక్ష్మీ రాజయ్య, మండల అధ్యక్షుడు నర్సయ్య, కోటంచ ఆలయ చైర్మన్ భిక్షపతి, నాయకులు పున్నం రవి, ఓం ప్రకాష్, రవీందర్ రావు, భిక్షపతి, వీరబ్రహ్మం, ఉపేందర్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పోటీ

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

కన్నాయిగూడెం, నవంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికలలో మండలంలోని సర్వాయి, బుట్టాయిగూడెం, కన్నాయిగూడెం గ్రామపంచాయతీలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను పోటీలో నిలపనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున కన్నాయిగూడెం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కోరం చిరంజీవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోడు భూములకు హక్కు పత్రాలు సాధించడానికి సిపిఎం పార్టీ అభ్యర్థులను మండలంలో పోటీలో నిలుపుతున్నామని,సిపిఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం అభ్యర్థులు కృషి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి కృషి చేస్తామని,అందుకు అనుగుణంగా పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు.

సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్, రత్నం రాజేందర్, పార్టీ మండల కార్యదర్శి కావిరి సుధాకర్, పాష, మధు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షున్ని సన్మానించిన కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు



భూపాలపల్లి టౌన్ నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షులుగా బట్టు కర్ణాకర్ ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా ది కాకతీయ కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం స్థానిక కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ బిల్డింగులో కర్ణాకర్ ను ఘనంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యూ ఐ నాయకునిగా తన ప్రస్థానం మొదలు పెట్టి ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులుగా ఎదిగి అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా గెలిచి ప్రస్తుతం డీసీసీ జిల్లా అధ్యక్షులుగా నియామకం కావడం నిస్వార్థ ప్రజాసేవకు దక్కిన గౌరవమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శిరూప అనిల్, ఉపాధ్యక్షులు నాగపురి సమ్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, కోశాధికారి తిరుపతి వేంకటాద్రి, రేళ్ల కుమార్, మేనం తిరుపతి, చిర్ర రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-28న ఛలో సూర్యాపేట రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

-రణభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ

-మండల అధ్యక్షులు పాలకుర్తి శ్రీధర్ గౌడ్



కన్నాయిగూడెం, నవంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28 ఛలో సూర్యాపేట రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు మారగాని రాజు గౌడ్, సంఘం మండల అధ్యక్షులు పాలకుర్తి శ్రీధర్ గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు. .సోమవారం రోజున కన్నాయిగూడెం మండలంలోని గూర్రేవుల సొసైటీ తాటి వనంలో రణభేరి పోస్టర్ లను సొసైటీ అధ్యక్షులు తండా ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మారగాని రాజు గౌడ్,పాలకుర్తి శ్రీధర్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛను 4వేల ఇవ్వాలని,అలాగే గీత వృత్తి పింఛన్ సైట్ ను తక్షణమే ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటి,ఈత చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలని అలాగే పెండింగ్ లో ఉన్న తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలని,ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన గీత సొసైటీ లను తక్షణమే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న సూర్యాపేట లో జరుగు రణభేరి బహిరంగ సభ కు మండలం నుండి అన్ని గ్రామాలనుండి గీత కార్మికులు కదిలి రావాలని కల్లుగీత కార్మికు పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీ సభ్యులు తాటి లచ్చులు గౌడ్,నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి తాటి యాదగిరి గౌడ్,ప్రధాన కార్యదర్శి తాటి రాజశేఖర్ గౌడ్,కోశాధికారి కారి బత్తిని ఏళ్ల స్వామి గౌడ్,తాటి కనక సేన గౌడ్, కోరుకొప్పుల లక్ష్మి నారాయణ గౌడ్,పాలకుర్తి మధు గౌడ్,తాటి నరేష్ గౌడ్, తాటి శ్రీకాంత్ గౌడ్,చీకట్ల లక్ష్మణ్ గౌడ్,పాలకుర్తి కార్తీక్ గౌడ్,దేవరకొండ భార్గవ్ గౌడ్, తాటి అక్షిత్ గౌడ్ తో పాటు 30 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 26 నవంబర్ 2025

## అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న

# రైతులకు పట్టాలు ఇవ్వాలి




కేసముద్రం,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో నిరుపేద రైతులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు వెంటనే పట్టాలివ్వాలని కోరుతూ ఎంసీపీఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో సంబంధిత రైతులతో కలిసి మంగళవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఎంసిపిఐ యు పార్టీ మహబూబా బాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. సంవత్సరాలు తరబడి రైతులు అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నారని అట్టి భూములకు పట్టాలు లేకపోవడం మూలంగా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదని, అట్టి రైతులకు భద్రత లేకుండా పోవుచున్నదని,కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉంటే అమ్ముకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని అన్నారు. వీటి సాధన కొరకు సంబంధిత రైతులను కలుపుకొని దశలవారీగా పోరాటాలు చేపడతామని కంచ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కంచ రమేష్,బట్ట మేకల రాజు,దుబ్బాకుల యాదగిరి,బానోతు బీక్య నాయక్,బట్టు మురళి, సకినాల నరేష్,బానోత్ శ్రీను, బానోత్ గణేష్ ,శీలం వెంకటేశ్వర్లు,భానోత్ సురేష్,భానోత్ శివ, భానోత్ బాలాజీ పాల్గొన్నారు.

## గంట పెద్ద వీరయ్య కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ

- 100 కిలోల బియ్యం, రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేత



కేసముద్రం,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువత యూత్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ యువకుడు గంట రవి కుమార్ నానమ్మ కమలమ్మ అనారోగ్యంతో గత మూడు నెలల క్రితం మృతిచెందగా,అదే కుటుంబంలో ఆమె కుమారుడైన గంట పెద్ద వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన అనుచరులు, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు,యువత యూత్ క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి మృతుల కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సమ్మి గౌడ్ మృతుల కుటుంబానికి 100 కిలోల బియ్యం, రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి తన దాతృ త్వాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బండారు దయాకర్, చాగంటి రాములు, అరిగే విజేందర్,తండ సంపత్, పబ్బతి సారంగం, ఎటురోజు సత్యనారా యణ,పలుస వెంకన్న,కట్ల పాపయ్య, మంద విక్రమ్, తండ శీను,కట్టయ్య, రాకేష్, సందీప్,షబ్బీర్, రమేష్, శ్రీకాంత్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం

# నిర్మాణానికి భూమి పూజ

- నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా ముందడుగు
- కోటి 30 లక్షలతో నిర్మాణ పనులు ప్రారంభం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లాంటివి
- పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి



పెద్దవంగర: నవంబర్ 25: (సూర్య న్యూస్): ప్రజలకు నిరంతర విద్యుత్తు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథి హనుమాన్ల ఝాన్సీ రెడ్డితో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద వంగర మండల ప్రజలకు విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న 33/11 కెవి నూతన విద్యుత్ ఉప కేంద్రాన్ని ఒక కోటి 30 లక్షల వ్యయంతో నాలుగు నెలల్లో పూర్తి కానుందని దీనివల్ల లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా, వ్యవసాయ బావులకు, పరిశ్రమలకు గృహ అవసరాలకు విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉంటుందని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయిన తర్వాత పెద్దవంగర, అమర్ సింగ్ తండా, ఉప్పరగూడెం, కోరిపల్లి, గంట్లకుంట, మొదలైన గ్రామాలకు లైటింగ్ మరియు వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించబడుతుందని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలలో నియోజకవర్గంలోని ఆరు మండలాల అభివృద్ధి కోసం రెండు వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అభివృద్ధి విషయంలో వెనకాడే ప్రసక్తే లేదని, పెద్దవంగరకు కేంద్రీయ విశ్వవిద్యాలయం త్వరలో రానుందని, అభివృద్ధి అంటే కాంగ్రెస్- కాంగ్రెస్ అంటే అభివృద్ధి అనే రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఎస్ ఈ విజేందర్ రెడ్డి, డి ఈ రవి, ఏడిఈ చలపతిరావు, ఏఈ రమేష్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఇన్చార్జి విజయ్ పాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రవీణ్ రావు, నెహ్రూ నాయక్, హమ్యా నాయక్, రంగు మురళి, సైదులు, శ్రీనివాస్,హరికృష్ణ, వేణు,సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఆదరించండి



కేసముద్రం,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఆదరించాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్,సిపిఐ మండల నాయకులు,ఏఐటీయూసీ మండల కార్యర్శి మంద భాస్కర్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పాలకవర్గంలో కమ్యూనిస్టులు ఉండటం వలన ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా సమస్యల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు.అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడిది కమ్యూనిస్టులే అని అన్నారు. అందుకే కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు గ్రామపంచాయతీలో సిపిఐ పార్టీ 5 సర్పంచులుగా, 70 వార్డులలో వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మడత నారాయణ, దాసరి సాయిలు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



మహబూబాబాద్ నవంబర్ 25మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా జిల్లా సూపర్ డెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన శబరీష్ ను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మార్నేని రఘు,జెర్రిపోతుల వెంకన్న,ఎస్కే కలీల్ , శంకర్, గోపి,శివ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో సర్వేలన్నీ బిఆర్ఎస్ వైపే

- బోగస్ పథకాలు-420 హామీలతో కాంగ్రెస్ ప్రజాపాలన
- ధాన్యం అమ్ముకోలేక అరిగోస పడుతున్న రైతన్న
- రాక్షస పాలనకు స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్పాలి
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పెద్దవంగర: నవంబర్ 25: (సూర్య న్యూస్):రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని అన్ని సర్వేల్లో తేలిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సన్నాక సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో బోగస్ పథకాలతో 420 హామీలతో ప్రజలను మభ్యపెడుతూ రాక్షస పాలన సాగిస్తున్నదని ఎద్దేవా చేశారు. రైతన్నలకు సకాలంలో యూరియా అందించలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులు వరి కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో పోసి నెలరోజులైనా కూడా కొనే దిక్కు లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కసి తీర్చుకునే విధంగా ఉన్నారని, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్య కర్త సమన్వయంతో కష్టపడి పని చేయాలని సూచించారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని త్వరలో అన్ని రకాల కమిటీలను పూర్తి చేసి శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేస్తామని దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఈ మండలంలో ఒక్క అభివృద్ధి పనైనా జరిగిందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాల్లో మంచి పేరు ఉన్న యువతకు ఎక్కువ అవకాశాలు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, పాలకుర్తి యాదగిరిరావు, శ్రీరామ్ సుధీర్, కనుకుంట్ల వెంకన్న, శ్రీనివాస్, కుమారస్వామి, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు గ్రామ పార్టీ ఇన్చార్జీలు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- రైతుల పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి.
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న

దంతాలపల్లి, నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సునీల్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ మహా నగరంలో రైతాంగం ఆధ్వర్యంలో రైతుల సమస్యల కోసం 13 నెలలు నిరసనలు తెలిపి,వ్యవసాయనికి పెద్ద ఎత్తున నష్టం తెచ్చి మూడు నల్ల చట్టాలను రద్దు చేయించి విజయం సాధించాము. కానీ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలను వారిపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని చెప్పి,రైతులను మభ్యపెట్టి మోసం చేసిందని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని చిన్నచూపు చూపిస్తుందని,దేశానికి అన్నం పెట్టే రైతునే మోసం చేయాలని చూస్తే రైతాంగం ఊరుకోదని అన్నారు. దశల వారీగా అనేక ఉద్యమాలను మళ్లీ చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం రైతంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిర్ర యాకన్న,వీరభద్రం,బిక్షపతి, ఎస్కే షాజహాన్ పాషా, తండ సురేష్ పాల్గొన్నారు.





# ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్



కేసముద్రం,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల మోడల్ స్కూల్ నందు గురువారం ఇండియ లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కోట కిషోర్ బాబు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, వీరబాబు మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థికి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సుల గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులు కు ఎప్పుడు అందుబాటు ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బొట్ నంబర్,హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు కృష్ణ నాయక్, చంద్రమోహన్, పార్థు, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన డిసిసి అధ్యక్షురాలిని కలిసిన బండి వెంకన్న



మహబూబాబాద్ నవంబర్ 25మేజర్ న్యూస్(సూర్య): జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ ను మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, 26 వార్డు ఇన్చార్జి బండి వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఉమా మురళి నాయక్ దంపతులు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని,పార్టీ ఆమె సేవలను గుర్తించి 2014లో మున్సిపల్ ఎన్నికలలో పార్టీ బి ఫాం ఇచ్చి గెలిపించి, ఛైర్పర్సన్ చేసిందన్నారు. ఆమె చైర్పర్సన్ గా ఐదు సంవత్సరాల పని చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీతి, నిజాయితీగా, కష్టపడ్డ వ్యక్తులకు ఏనాటికైనా తగిన గుర్తింపు వస్తుందని, ఇదే స్ఫూర్తిగా తీసుకొని యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంతో పని చేయాలని కోరారు. జరగబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# కార్యకర్తల కుటుంబాలను కాపాడుకుంటాం

- కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్
- బ్రాహ్మణపల్లి మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



గూడూరు నవంబర్ 25 మేజర్ న్యూస్( సూర్య ): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పస్తం వీరన్న ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆదేశాల మేరకు వీరన్న కుటుంబానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ... కార్యకర్తల కుటుంబాలకు ఆపదలో అండగా ఉండాలన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందరికీ అందేలా చూస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధికి మాత్రమేగాకుండా.. కార్యకర్తల కుటుంబాలకు నిరంతరం భరోసాగా ఉండాలన్నదే ఎమ్మెల్యే ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లి సారయ్య, బత్తుల రామన్న, భూపతి శ్రీను, జున్నూరి వెంకన్న, దొణికెల కుమారస్వామి, కారింగుల శ్రీను, నేరెడ్డి కర్ణాకర్, బాదావత్ శ్రీను, దారావత్ దేవేందర్, భిక్షం, గుర్రం ప్రభాకర్, దొణికెల శ్రీనివాస్, వీరన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థినిల పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్
- కల్వల మోడల్ స్కూల్, వసతి గృహాన్ని సందర్శించిన హుస్సేన్ నాయక్
- స్టోర్ రూమ్,పరిసరాల పరిశీలన



కేసముద్రం,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థినిల పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మంగళవారం కల్వల మోడల్ స్కూల్ ను సందర్శించి మోడల్ స్కూల్ లోని విద్యార్థినిల వసతిగృహాన్ని,స్టోర్ రూమ్, టాయిలెట్స్ తో పాటు పాఠశాల పరిసరాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ..కల్వల మోడల్ స్కూల్, హాస్టల్ లో విద్యార్థులకు సమయానికి అల్పాహారం, నాణ్యమైన ఆహారం, అల్పాహారం అందించడం లేదని, ఇతర వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకొని పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించినట్లు తెలిపారు. విద్యార్థినిలకు సరైన భోజనం అందించక పోవడం కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ లో తమకు పురుగులు పట్టిన భోజనం పెడుతున్నారని, సమయానికి అల్పాహారం అందించడం లేదని, వసతులు లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఈ విషయమై ప్రశ్నిస్తే తమను తిడుతున్నారని విద్యార్థినులు హుస్సేన్ నాయక్ ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేయగా స్పందించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులు చూస్తుంటే అధికారుల పనితీరు స్పష్టం అవుతుందని అన్నారు.రేపటి తరాలకు బంగారు భవిష్యత్తును అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, వెంటనే విద్యార్థినిల సమస్యలు పరిష్కరించా లని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, బిజెపి కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి, కేసముద్రం మండల తహసీల్దార్ జి.వివేక్, ఎంపీడీవో క్రాంతి తదితరులు ఉన్నారు.




# గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

- బీసీలకు -4,ఎస్సీలకు-3,ఎస్టీలకు-3,అన్ రిజర్వ్ -8
- రిజర్వేషన్ గెజిట్ విడుదల
- ఎంపీడీవో విజయ

దంతాలపల్లి,నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని 18 గ్రామపంచాయతీల సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికకు సంబంధించిన రిజర్వేషన్ గెజిట్లు మంగళవారం ఎంపీడీవో విజయ మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ స్థానాలకు బీసీలకు - 4,ఎస్సీలకు - 3,ఎస్టీలకు -3,అన్ రిజర్వ్ (జనరల్) - 8 స్థానాలు ఖరారు అయ్యాయని వాటిలో ఆగాపేట బీసీ (ఆడ/మగ),బీరిశెట్టిగూడెం జనరల్ (ఆడ), బొడ్లాడ జనరల్ (ఆడ/మగ), దంతాలపల్లి జనరల్ (ఆడ/మగ), దాట్ల జనరల్ (ఆడ), దొనకొండ జనరల్ (ఆడ), దుబ్బతండ, మేగ్యతండ, రేఖ్యతండ ఎస్టీ (ఆడ/మగ), గున్నేపల్లి జనరల్ (ఆడ), కుమ్మరికుంట్ల బిసి (ఆడ), లక్ష్మీపురం జనరల్ (ఆడ /మగ), నిదానపురం బిసి (ఆడ /మగ), పెద్దముప్పారం బిసి (ఆడ/ మగ), రామానుజపురం జనరల్ (ఆడ /మగ), రామవరం ఎస్సీ (ఆడ),రేపోని ఎస్సీ (ఆడ/ మగ), తూర్పు తండా వంద శాతం ఎస్టి (ఆడ/మగ), వాల్యతండా వంద శాతం ఎస్టి (ఆడ), వేములపల్లి ఎస్సీ (ఆడ/ మగ)గా రిజర్వేషన్ ఖరారు అయినట్లుగా ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ అప్సర్ పాషా, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.






# గిరిజన గురుకుల సొసైటీలో జరిగే అక్రమాలపై విచారణ జరిపించాలి

- బీజేపీ గిరిజన మోర్చా వనబందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్



కొత్తగూడ నవంబర్ 25 (మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ గిరిజన గురుకుల సొసైటీ కార్యాలయంలో అక్రమంగా పదోన్నతి పొంది డిప్యూటేషన్లు పొందిన వారితో పాటు జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిజెపి గిరిజన మోర్చా వనబంధు సేల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్ అన్నారు. మంగళవారం గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గారి స్వగృహంలో వారిని కలిసి సొసైటీలో జరిగిన అక్రమాలపై సమాచారం ఇవ్వాలని కోరినప్పటికీ సమాచారం ఇవ్వకుండా జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకుంటూ దాటివేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సమాచారం ఇస్తే తమ అక్రమాలు బయటపడతాయని ఉద్దేశంతో సమాచారం ఇవ్వకుండా సమాచార హక్కు చట్టాన్ని తూట్లు పోడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గురుకుల కార్యాలయంలో గిరిజనేతర ఉద్యోగుల ఆగడాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారి వెంట బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిలను కలిసిన నూతన డీసీసీ అధ్యక్షులు

- నూతన డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్





దేవరుప్పుల నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని ఉమ్మడి మాదాపురం గ్రామానికి చెందిన లకావత్ ధన్వంతి టిపిసిసి మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం డిసిసి అధ్యక్షులుగా నియమించిన అనంతరం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకావత్ ధన్వంతి డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ కు జనగామ జిల్లా కాంగ్రెస్ భవిష్యత్తు కార్యక్రమాలపై ముఖ్యమైన సలహాలు, సూచనలు చేశారు. పార్టీ బలోపేతంపై సూచనలు, చర్చ, కేడర్‌కు ఉత్సాహం, స్థానిక సంస్థలలో అత్యధిక స్థానాలు గెలవాలని, పార్టీ కార్యకర్తలతో సమిష్టిగా కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సాగాల్సిన పార్టీ చైతన్య కార్యక్రమాలపై వారు విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.

# బీసిలను మోసం చేసిందే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

## - కొడకండ్ల మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొడకండ్ల మండలంలోని ప్రతి గ్రామ ఇంచార్జీలు గ్రామ నాయకులతోసమావేశం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు





కొడకండ్ల నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) : బీసీ లను మోసం చేసిందే కాంగ్రెస్ కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారుసర్వేలన్నీ మన వైపే ఉన్నాయి. బీసిలను మోసం చేసిందే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది.యూరియా కొరత 4వచ్చింది అంటే ఈ అసమర్ధ ప్రభుత్వ పాలన వల్లనే.కేసీఆర్ హయంలో రైతు రాజు గా బ్రతికితే నేడు రైతులు కాంగ్రెస్ పాలనలో పస్థులుండాల్సిన పరిస్థితి వచ్చింది.ఈ మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలి.పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉంది.ఎప్పుడు ఎన్నికల వచ్చినా కేసీఆర్ ముఖ్యమంత్రి. గడపగడపకు మన నాయకులు, కార్యకర్తలు తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది.కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది.ఇందిరమ్మ ఇండ్లని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఇది ఒక మోసపూరితమైనటువంటి పథకం.బతుకమ్మ చీరలు బంధు పెట్టి ఇందిరమ్మ చీరలు అని మన ఆడబిడ్డలను మోసం చేసే కుట్ర జరుగుతుంది ఆనాడు కెసిఆర్ అందరికి బతుకమ్మ చీరలు ఇస్తే నేడు ఈ మోసపూరిత కాంగ్రెస్ మహిళా సంఘములో ఉన్న వారికే వారి పేరిట లోన్ తీసుకుని వారికి మాత్రమే ఇస్తుంది ఆ అప్పుకూడా మన ఆడబిడ్డల పైనే పడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు! తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అడ్డగోలు హామీలు ఇస్తుంది దీనిపట్ల మనం అందరం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు! రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు.పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి.ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు.ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జీలు,మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ సోషల్ మీడియా నాయకుల పాల్గొన్నారు.



# ఉమా మురళి నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



గూడూరు నవంబర్25 మేజర్ న్యూస్ (సూర్య):ఇటీవలే నూతనంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ భూక్యా ఉమా మురళి నాయక్ ను గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాంకుడోత్ కొమ్మలు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బీరం శ్రీపాల్ రెడ్డి, మధు, రమేష్, ఎండి రసూల్, ఓర్సు రాజేందర్, పూజారి శంకర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన డిసిసి కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు నవంబర్ 25 మేజర్ న్యూస్( సూర్య): మంగళవారం రోజున మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కురింద కళ్యాణం కుమారుని పుట్టినరోజు వేడుకకు బీసీసీ కార్యదర్శి వంకలోది కొమ్మలు నాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమానికి గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. మండల నాయకులు ఓర్సు బిక్షపతి బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్ల యాక య్య. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజేందర్. శోభన్ శ్రీను మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్. రాజేష్. సలీం. హాజరైనారు.

# గ్రంథాలయంతో యువతకు ఎంతో మేలు

## - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




పెద్దవంగర: నవంబర్ 25: (సూర్య న్యూస్ ): యువతకు గ్రంథాలయాలు ఎంతో మేలు చేస్తాయని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన గ్రంథాలయానికి పుస్తకాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి తో కలిసి బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో విద్యా వనరుల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని, యువత చదువు మీద దృష్టి పెట్టి ఎదగడానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని, ప్రాంతీయ యువతను గ్రంథాలయాలు ఎంతగానో ప్రోత్సహిస్తాయని, జ్ఞాన వనరులు గ్రంథాలయాలని కొనియాడారు. గ్రామ యువత చేసిన అభ్యర్థనకు స్పందిస్తూ గ్రంథాలయాలకు కావలసిన పుస్తకాలను సమకూర్చి యువకులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుంపల శ్యామ్ తో పాటు యువతీ యువకులు ఉన్నారు.

# గ్రామీణ విద్యాభివృద్ధికి శోభన్ బాబు ముందడుగు

## - ఇనుగుర్తి మండలంలో 60 మంది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ఇనుగుర్తి, నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో గల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిరోజూ కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి, విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం కల్పించేలా ఇనుగుర్తి మండలంలో ఒక విశిష్టమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. దానిలో భాగంగా మంగళవారం ఇనుగుర్తి, కోమటిపల్లి, చిన్న ముప్పారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన 60 మంది అర్హులైన విద్యార్థులకు 60 సైకిళ్లను పంపిణీ చేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈ కార్యక్రమం కీలకంగా మారింది. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మండల ప్రజలు, విద్యార్థులు, రాజకీయ నాయకులు, అధికారులు భూక్య శోభన్ బాబు పై అభినందనల వెల్లువలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ రూపా రాణి, ఎస్ఐ కరుణాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్,అయ్యగారిపల్లి మాజీ సర్పంచ్ మామిడి శోభన్,మాజీ ఎంపీటీసీలు మాలోత్ మంజుల, మాలోత్ మంగ్య,మామిడి జనార్ధన్,బైరు అశోక్, చిన్నాల కట్టయ్య, విద్యార్థులు, మండల ప్రజలుపాల్గొన్నారు.



# కన్నుల పండుగగా ఆధ్యాత్మిక లహరి కార్యక్రమం



హసన్ పర్తి, నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య). హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో గల కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయంలో అంజలి మీడియా గ్రూప్ వారి శక్తి టీవీ ఆధ్వర్యంలో మంగళవారం ఆధ్యాత్మిక లహరి భక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని భక్తి పాటలు, భగవద్గీత శ్లోకాలు భజన పాటలు పాడడం జరిగింది. పాల్గొన్న వారందరికీ గ్రూప్ చైర్మన్ శ్రీ కామిశెట్టి రాజు పటేల్ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు సెయింట్ పీటర్స్ ఫార్మా కళాశాల అడ్మినిస్ట్రేషన్ పలివెల వివేకానంద ప్రసాద్, టిటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ వరంగల్, కరీం నగర్ జిల్లాల ఇన్చార్జ్ కృష్ణమూర్తి, టీటీడీ కళ్యాణ మండపం ఇన్చార్జ్ శ్రీ రఘువీర్లతో కలిసి సర్టిఫికెట్లు అందచేశారు. అంజలి మీడియా గ్రూప్ ఆధ్యాత్మిక విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు అంజలి మీడియా గ్రూప్ యోగా విభాగం స్టేట్ కన్వీనర్ పోశాల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఆధ్యాత్మిక విభాగం హన్మకొండ కన్వీనర్ సౌజన్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అంజలి మీడియా గ్రూప్ సాహిత్య విభాగం స్టేట్ కన్వీనర్ బిటవరం శ్రీమన్నారాయణ, కళావరం స్టేట్ కన్వీనర్ ఎర్ర ప్రసూన గారు కాకతీయ బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్ చీఫ్ కో ఆర్డినేటర్ కామిశెట్టి రంజిత్ కుమార్, మహిళా విభాగం స్టేట్ కన్వీనర్ కొండపల్లి దీపిక,ఆధ్యాత్మిక వేత్త మురళిధర్ కొలరియా, కవయిత్రి, కానుగంటి నిర్మల గారు పత్తిపాక నుండి విచ్చేసిన భజన బృందం సభ్యులు, భక్తులు, గాయనీ, గాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆధ్యాత్మికలహరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. ప్రతి సోమవారం ఈ ఆలయంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రతి ఆలయంలో ఆధ్యాత్మిక లహరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, మీరు మీ ప్రాంతం లోని ఆలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని మమ్మల్ని ఆహ్వానించాలని అంజలి మీడియా గ్రూప్ చైర్మన్ కామిశెట్టి రాజు పటేల్ కోరారు. పాల్గొన్న వారికి, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఇనుగుర్తి విద్యార్థి



ఇనుగుర్తి, నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్రీడాకారుడు అజ్మీర యాకష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ తాళ్ళ ప్రణయ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల వరంగల్ ఓసిటీ క్రీడా మైదానంలో నిర్వహించిన అండర్ 14 ఎస్జిఎఫ్ వాలీబాల్ పోటీలో ఎంపిక అవ్వడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ఈనెల 26 నుండి 28 వరకు పెద్దపల్లి జిల్లా నంది మేడారంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొంటారని అన్నారు. విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడంతో ఇనుగుర్తి ప్రధానోపాధ్యాయురాలు రూపా రాణి మరియు పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని, ఫిజికల్ డైరెక్టర్ ను అభినందించారు.

## గురుకులంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన



భీమదేవరపల్లి, నవంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర పీవీ రంగారావు గురుకులంలో మంగళవారం మానసిక ఆరోగ్యం, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, కెరీర్ ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ డా. ప్రహాసిత్ విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల ఒత్తిడిని అధిగమించే మార్గాలు, లక్ష్య నిర్ధారణ, చదువు పద్ధతులు, సమయ నిర్వహణ వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులు, సింగిల్ పేరెంట్ పిల్లలతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సందేహాలను తీర్చారు. భవిష్యత్ కెరీర్ ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునే అలవాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వంగర వైద్యులు డా. రహ్మాన్, డా. రూబీనా, ప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు త్రీడీ రేడియం స్టిక్కర్లు బోర్డింగ్ కటౌట్లను ఏర్పాటుచేసిన ఏసీపీ సతీష్ బాబు







శాయంపేట, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల పరిధిలోని కొత్తగట్టు సింగారం మూలమలుపు వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో పరకాల ఏసిపి శ్రీ సతీష్ బాబు చొరవ తీసుకొని ప్రమాదాల నివారణకు రాత్రి సమయంలో కూడా చీకటిలో కనిపించే విధంగా త్రీడీ రేడియం తో తయారు చేయించిన స్టిక్కర్లు, బోర్డింగ్స్ మరియు కటౌట్లను కొత్త గట్టు సింగారం గ్రామ క్రాస్ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచుగా వాహనదారులకు కొత్త గట్టు సింగారం మూలమలుపు వద్ద వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని అట్టి నివారణకు చీకటిలో కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లను, బోర్డింగ్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రంజిత్ రావు, ఎస్సై జక్కుల పరమేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



తరిగొప్పుల నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ తరిగొప్పుల మండల కేంద్రంలోని 13 మరియు 14 వార్డులో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనుకయ్య అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ మహేందర్ రాజు బాలయ్య సంపత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామస్తులు అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికై పోరాడుతా

### - బుడిగ బోయినశృతి అశోక్

### - అవకాశం ఇస్తే చేసే అభివృద్ధి పనుల వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు



కేసముద్రం,నవంబర్ 25: మేజర్ న్యూస్ (సూర్య): పాలకులు కాదు పరిపాలన మారాలని,నాయకుడు కాదు ప్రజలు మారాలంటూ గ్రామస్తులు అవకాశం కల్పిస్తే స్థానిక ఎన్నికలలో పోటీచేసి గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని బుడిగబోయిన శృతి అశోక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన బుడిగబోయిన శృతి అశోక్ స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించి గెలిపిస్తే తాము చేయనున్న అభివృద్ధి పనుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేసి గ్రామ ప్రజల మద్దతు పొందే కార్యక్రమం చేపట్టారు. అవినీతిని అంతంచేసి ప్రజల సొమ్మును ప్రజలకు పంచే దమ్ము మాకు ఉందని, రూపాయి తీసుకోకుండా ఓటు వేసే ధైర్యం మీకుందా..? అని వారు అంటున్నారు. స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నానని, ఈ ఒక్కసారి పార్టీలకతీతంగా మీ మద్దతు,ఆశీర్వాదం మాకు కావాలని బుడిగబోయిన శృతి అశోక్ దంపతులు ప్రజలను వేడుకుంటున్నారు.

## ప్రణాళికాబద్ధంగా చదివి లక్ష్యసాధనకు కృషి చేయాలి



కేసముద్రం,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళ వారం కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యా యులు బండారు నరేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బాధ్యులు కిషోర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా,లక్ష్యంతో చదివినప్పుడు మాత్రమే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తా రని పేర్కొన్నారు. పదో తరగతి తర్వాత తమ ఇష్టప్రకారం కోర్సులను ఎంపిక చేసుకోవాలని, కోర్స్ గురించి ముందుగా పూర్తిగా క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. కాగా విద్యార్థులకు సైకోమెట్రీ పరీక్షను నిర్వహించి, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి వారికి తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్. ఏకాంబరం,తండ సదానందం,ఎం . యాకాంబరం,వి. నాగేందర్,రాగి బిక్షపతి, జి నాగరాజు,మార్గం శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ

## - సోహం రోబోటిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు




చెన్నారావుపేట, నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులను భవిష్యత్ సాంకేతికతకు సిద్ధం చేయడానికి సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రోబోటిక్స్ ఇన్ అకడమిక్స్ కార్యక్రమం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఏడు నుంచి పదవ తరగతి వరకు గల 105 మంది విద్యార్థులు ప్రయోగాత్మకంగా పలు కృత్యాలు చేసి, ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారు. విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక అవగాహన , హార్డ్ వేర్ పరిజ్ఞానం, ప్రాజెక్ట్ డిజైన్ మరియు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేసారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజ మరియు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బాలాజీ రావులకు రోబోటిక్స్ కిట్ ను సోహం రోబోటిక్స్ అకాడమీ ప్రతినిధి శ్రీకాంత్ ఆధ్వర్యంలో




అందజేశారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లు, సైన్స్ ఫెయిర్స్, రోబోటిక్స్ పోటీలు మరియు ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్స్ లో పాల్గొనేలా తగిన ప్రోత్సాహం అందించారు. ఈ శిక్షణ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో స్టెమ్ అభ్యసనం, ఆవిష్కరణాత్మక ఆలోచన మరియు భవిష్యత్ టెక్నాలజీలపై ఆసక్తి పెంచడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమం ఎన్ టి టి డాటా సంస్థ స్పాన్సర్‌షిప్‌తో నిర్వహించబడింది. శిక్షణలో విద్యార్థులు చూపిన ఆసక్తి మరియు ఆవిష్కరణాత్మక ఆలోచన అందరినీ ఆకట్టుకుంది. కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చారు. మంగళవారం జరిగిన వర్క్‌షాప్‌తో సోహం అకాడమీ మరో ముఖ్య మైలురాయిని సొంతం చేసుకుందని సోహం రోబోటిక్స్ ప్రతినిధి శ్రీకాంత్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలలోమొత్తం 507 పాఠశాలలు భాగస్వాములయ్యాయన్నారు. 94,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు రోబోటిక్స్‌లో శిక్షణ పొందారని తెలిపారు. సోహం రోబోటిక్స్ అకాడమీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక అంశాలపైన అవగాహనను ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు అత్యున్నత రోబోటిక్స్ పైన శిక్షణను అందించి వారిని భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడంలో సోహం రోబోటిక్స్ అకాడమీ కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు సమన్వయకర్తగా వ్యవహరించారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందంజ వేయుటకు, భావిశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని బాలాజీ రావు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కె.సంతోష్ కుమార్, ఎల్. మొగిలి,కె. మాధవి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగొని స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.




# చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 25. రాష్ట్రంలో మత్స్యకార రైతులందరికి ప్రభుత్వం వంద శాతం రాయితీతో అందించే చేప పిల్లలను మత్స్యకార సంఘం రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. బుధవారం బయ్యారం మండలంలో పెద్ద చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాయితీతో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేస్తున్న చాప పిల్లల పంపిణి కార్యక్రమానికి హజరై పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగాన్ని అభివృద్ధి చేస్తూనే మత్స్య రైతులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీతో చేప పిల్లలను పంపిణీ చేస్తుందని,బయ్యారం పెద్ద చెరువులో వరద వలన నష్టపోయిన మత్స్య రైతులందరికీ నష్ట పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ





కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,జిజ్జా వెంకటేశ్వర్లు,మత్స్య శాఖ డిపిఓ, ఎంపీడీవో దీపికా రెడ్డి,జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,రాసమల్ల నాగేశ్వరరావు,తమ్మిశెట్టి వెంకటపతి, సంఘం అధ్యక్షులు సీతారాములు, ఏనుగులు రాకేష్,లడ్డు బాబు,కోరం సురేష్,చింత వెంకటరమణ,ఆర్ఐ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనాలను తనిఖీ చేసిన ఆడిట్ అధికారి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 25. జిల్లా వ్యాప్తంగా 108 అత్యవసర సేవలు నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని,108 అత్యవసర సేవల ఆడిట్ అధికారి గుమ్మడాల వెంకటేశ్వర్లు మంగళవారం బయ్యారం మండల పరిధిలోని రెండు 108 వాహనాలను ఆడిట్ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సేవలలో 108 యొక్క ప్రాధాన్యత, ఔషధాల తనిఖీ,కాలం చెల్లిన మందులు,వాటి యొక్క పనితీరుని ఈఎంటి వేమిశెట్టి నరేష్,పైలెట్ రాంబాబులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో డిస్టిక్ మేనేజర్ బత్తిని మహేష్ కుమార్,ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించాలి

### – నగర మేయర్ గుండు సుధారాణి

### – హన్మకొండ పరిధి అంబేద్కర్ భవన్, పిస్తా హౌస్ ప్రాంతాలతో సిల్ట్ తొలగింపు పరిశీలన





హనుమకొండ టౌన్, నవంబర్ 25 ,మేజర్ న్యూస్ సూర్య : నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్ ను ఎప్పటికపుడు తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధి అంబేద్కర్ భవన్, పిస్తా హౌస్ ప్రాంతాలలోని మురుగుకాలువల్లో జే సి బి యంత్రాల ద్వారా కొనసాగుతున్న సిల్ట్ తొలగింపు ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నాల ల్లో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించాలని ఎక్కడ కూడా డ్రైన్ లు చెత్త చెదారంతో నిండి పోకుండా చూడాలని తెలిపారు. ప్రధానం గా జంక్షన్ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికపుడు సిల్ట్ తొలగింపు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి చీఫ్ ను కలిసిన లకావత్ ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ దంపతులు



జనగామ టౌన్ నవంబర్ 25మేజర్ న్యూస్ సూర్య : జనగామ టౌన్ మాజీ జెడ్పి చైర్మన్ లాకావత్ ధన్వంతికి జనగామ డిసిసి ప్రెసిడెంట్ గా నియమించినందుకు టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన జనగామ డీసీసీ ప్రెసిడెంట్ లకావత్ ధన్వంతి టీపీసీసీ సభ్యుడు డాక్టర్.లక్ష్మీనారాయణ నాయక్ దంపతులు. ఈ సందర్భంగా వారికి కూడ శుభాకాంక్షలు తెలిపి కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై సూచనలు మరియు,స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలని,అందరినీ కలుపుకోవాలని సూచించిన చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

# నర్సంపేటలో మట్టి మాఫియా ఆగడాలు

- అక్రమార్కులకు అండగ నిలుస్తూ ఎమ్మార్వో కు తప్పుడు రిపోర్ట్ అందజేసిన ఆర్ఐ
- రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన మట్టి మాయం
- వ్యక్తులకు నోటీసులు, వాహనాలకు నో కేసులు
- నోటీసులతోనే సరి పెడతారా..! కేసులు ఏమైనా ఉంటాయా..!
- ఆర్ఐ రిపోర్టులో వెహికల్స్ ప్రస్తావన లేదు: ఎమ్మార్వో
- ఈతంగంపై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట నవంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మట్టి మాఫియా కారులు మరింత బరితెగిస్తున్నారు రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన మట్టిని కూడా దొంగిలిస్తున్నారంటే వారి ఆగడాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఉదయాన్నే వచ్చి జెసిపి, ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తీసుకెళ్లారు కానీ జిపిఓ,ఆర్ఐ కలిసి మట్టిని తీసుకువెళ్లనట్టుగా వెహికల్స్ లేనట్టుగా తప్పుడు రిపోర్టును ఎమ్మార్వో కు అందజేశారు.దీనితో నామమాత్రంగా ఓర్సు రాజు,ఓర్సు పరమేష్ లకు నోటీసులు అందజేసి చేతులు దులుపుకుంటున్న ఎమ్మార్వో. ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్న అక్రమకారులకు అధికారులే అండగా ఉంటే ప్రభుత్వ సంపాదన కాపాడే నాథుడెవరూ.....? ఈ వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,జిల్లా కలెక్టర్ సత్య శారద లు చొరవ తీసుకొని నింధితులను చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఎమ్మార్వో వివరణ : ఎమ్మార్వో ను వివరణ కోరగా ఆర్ఐ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఇద్దరు వ్యక్తులకు నోటీసులు జారీ చేశామని వెహికల్స్ ప్రస్తావన నివేదికలో లేదని ఎమ్మార్వో తెలిపారు




## నిర్దేశిత గడువు లోగా ప్రతిపాదనలు అందజేయండి

- బల్దియా కమిషనర్, కుడా వైస్ చైర్మెన్ చాహత్ బాజ్ పాయ్
- బల్దియా, కుడా ఉన్నతాధికారులతో సాస్కి ప్రతిపాదనల సమర్పణ పై సమావేశం

హనుమకొండ, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య, నిర్దేశిత గడువు లోగా ప్రతిపాదనలు అందజేయాలని బల్దియా కమిషనర్ , కుడా వైస్ చైర్మెన్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)మినీ సమావేశ మందిరం లో బల్దియా, కుడా ఉన్నతాధికారులతో సాస్కి ప్రతిపాదనల సమర్పణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ , కుడా వైస్ చైర్మెన్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్, కుడా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ గత 2 నెలల కాలం గా సాస్కి స్కీమ్ లో భాగం గా ప్రతిపాదనలు సమర్పించడానికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందని, ఇందుకు డిసెంబర్ 15 చివరి గడువు అని అన్నారు. ఇందులో నీటి సరఫరా,డ్రైనేజీ నెట్‌వర్క్ యొక్క జీ ఐ ఎస్ మ్యాపింగ్, మునిసిపల్ ఆస్తుల మ్యాపింగ్, పాత బావులను పునరుద్ధరించి వాటికి పునరుజ్జీవనం తీసుకురావడం, నైబర్ వుడ్ అంశాలలో పురోగతి వంటి అంశాలను ఈ ప్రాజెక్ట్ లో చేర్చడం వల్ల వరంగల్ నగరానికి ప్రోత్సాహక మొత్తం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. అందువల్ల నేడు బుధవారం సాయంత్రం లోగా ప్రతిపాదనలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం యొక్క ఆదేశాల అనంతరం డిసెంబర్ 15 నాటికి తుది ప్రతిపాదనలను పంపడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ఈ సత్యనారాయణ, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, బల్దియా ఈఈ సంతోష్ బాబు ,కుడా ఈఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రజకులు రాజకీయంగా ఎదగాలి

- చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత పిలుపు





ఆత్మకూరు నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మ కుంట చెరువు కట్ట వద్ద రజకుల ఆరాధ్య దేవత మండేలయ్య సీతాదేవి దేవాలయాన్ని గ్రామంలోని కుల పెద్దలు అందరి సహకరాలతో దేవాలయాన్ని నిర్మించారు .దేవాలయం లోని మంగళవారం మొదటి పూజ అయిన గణపతి పూజను వేద పండితులు అయినా ఉప్పునూతల బ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా పూజను చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత కుల సంఘ నాయకులతో కలిసి నిర్వహించారు అనంతరం చిట్యాల శ్వేత మాట్లాడుతూ.ఆత్మకూరు మండలంలోని ఎక్కడ కూడా ఇలాంటి మడేలయ్య దేవాలయాన్ని నిర్మించలేదని ఇట్టి దేవాలయం చాలా అద్భుతంగా ఉందని ఆమె కొనియాడారు. కేవలం రజకులు వృత్తినే కాకుండా రజక కులస్తులంటే బట్టలు ఉతకడమే కాదు కులవృత్తి కూడా నిర్వహించడం కాదు రజకులు రాజకీయాలలో రాణించి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించి రజకులు అంటే సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. కుల సంఘాల సమస్య ఉంటే తమ దృష్టికి తెస్తే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ద్వారా సమస్యను పరిష్కరిస్తానని ఆమె కుల పెద్దలకు తెలిపారు. గ్రామానికి వచ్చిన చిట్యాల శ్వేతను రజక సంఘాలు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు రాసమల్ల పోషాలు ,కొత్తపెల్లి సారంగం ,పరికరాల సారంగం ,జల్లారపు రాజన్న ,దురిశెట్టి రాంబాబు, శనిగరం వీరన్న, శరబంధం యూత్ నాయకులు దురుశెట్టి శ్రవణ్ ,దురిశెట్టి రామకృష్ణ , గ్రామ మాజీ సర్పంచ్ సంగీత మహేందర్ ,మాజీ ఎంపీటీసీ ఆర్షం వరుణ్ గాంధీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల రాజు, రజక కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహ్మాద్ అయూబ్‌కు ఘన స్వాగతం

- తవక్కుల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మహ్మాద్ అబ్దుల్ జబ్బార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మైనార్టీ కాంగ్రెస్ నాయకులు



వరంగల్ టౌన్, నవంబర్ 25 ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా నియమితులైన మహ్మాద్ అయూబ్ కు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం తవక్కుల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, స్థానిక కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు మహ్మాద్ అబ్దుల్ జబ్బార్ కార్యాలయంలో నిర్వహించారు.కార్యక్రమంలో మహ్మాద్ అబ్దుల్ జబ్బార్, మహ్మాద్ మఖ్దూం అహ్మాద్, మహ్మాద్ చంద్ పాషా, హుస్సేన్ అలీ బేగ్, మహ్మాద్ మహబూబ్, మహ్మాద్ అష్ఫాక్, సురేష్ సర్, మహ్మాద్ సాహర్, షేక్ సాదిక్, మహ్మాద్ తాహిర్ తదితర స్థానిక నేతలు, కార్యకర్తలు హాజరై మహ్మాద్ అయూబ్‌కు పూలదండలు, బొకేలు అందజేసి ఆయన నియామకంపై ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తవక్కుల వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మహ్మాద్ అబ్దుల్ జబ్బార్ మాట్లాడారు.

# జనగామ కమీషనర్‌కు వినతిపత్రం



జనగామ టౌన్ నవంబర్ 25మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ నుండి జనగామకు వచ్చే దారిలో ఉన్న మోరిపై రోడ్ క్రుంగిపోయి జరుగుతున్న ప్రమాదల నివారణ , రోడ్ మీద ఉన్న గుంతలు మరియు విధి దీపల గురించి మున్సిపల్ కమీషనర్ ని పరిష్కారం కోసం కలిసిన తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ హనుమకొండ నుండి జనగామకు వచ్చే దారిలో ఉన్న మోరిపై రోడ్డు కుంగిపోవడం వలన బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ, రాత్రి సమయంలో సరిగా కనపడక ఇప్పటికే మూడు ప్రమాదాలు జరిగాయి. గతంలో మున్సిపల్ కమిషనర్ స్పందించి గుంతలు పూడ్చుడానికి రెండుసార్లు సిమెంట్ వేసినప్పటికీ, ఆ ప్యాచ్‌లు తిరిగి కుంగిపోవడం వలన ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమే అని స్పష్టమవుతోంది. దీనికి తోడు, ఆ మార్గంలో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడం అనేది ప్రమాదాలకు మరో ప్రధాన కారణంగా మారుతోంది అని మున్సిపల్ కమీషనర్ మరియు జనగామ జిల్లా కలెక్టర్ దృష్ట కి తీసుకు వేలడం జరిగింది. .తక్షణమే మున్సిపల్ కమీషనర్ డి ఈ కి ఫోన్ చేసి విధి దీపల గురించి మాట్లాడడం జరిగింది. ప్రజా పాలనలో భాగంగా, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిగణించి, శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు ప్రారంభించాలని, తద్వారా ప్రజల ప్రాణాలను, ప్రయాణ భద్రతను కాపాడాలని తెలియజేసారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మన ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండాలని ఆశిస్తున్నాను.



# విద్యార్థి ఎదుగుదలలో కౌమార దశ కీలకం వెంకట్ రెడ్డి

## - విజయవంతంగా ముగిసిన లయన్స్ క్వెస్ట్ శిక్షణా శిబిరం

జనగామటౌన్ నవంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థి ఎదుగుదలకు కౌమార దశ కీలకమని లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి లయన్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ జనగాం ఆబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోమవారం ఉదయం పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు ప్రారంభించిన ఈ శిబిరంలో జనగామ పట్టణానికి చెందిన 9 పాఠశాలల నుండి 22 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నల్లగొండ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ లయన్ కొండపల్లి రేణుక రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం ఏకశిల బిఇడి కళాశాల ప్రాంగణంలో లయన్స్ క్వెస్ట్ జిల్లా చైర్మన్




లయన్ కనుగంటి సుభాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శిక్షణ పొందిన పలువురు టీచర్లు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లో మంచి పౌరులు గా రాణించుటకు తీర్చి దిద్దే ప్రక్రియ లయన్స్ క్వెస్ట్ ద్వారా నేర్చుకున్నామని అన్నారు. కౌమార దశలో విద్యార్థిని సత్సాంగత్యం వైపు ఆకర్షింప జేయగలిగితే లక్ష్యం నెరవేరినట్లేనని పలువురు ఉపాధ్యాయులు తమ స్పందన ద్వారా తెలిపారు. విద్యార్థులను ఆకట్టుకునే క్రమంలో తాము అనేక కొత్త విషయాలు తెలుసుకున్నా మని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ రకంగా మాట్లాడిన వారిలో శిక్షణ పొందిన టీచర్లలో ప్రమోద్, రజిత, ప్రభాకర్, జోసెఫ్, శ్రీకాంత్, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, మహమ్మద్ సోలేహం, ఎం. కవిత, లుంబనాయక్ తదితరులు ఉన్నారు. విద్యార్థులకు కావలసిన పాఠ్య పుస్తకాలు త్వరలో పంపిణీ చేస్తామని క్లాసులు నిర్వహించుటకు ఉపాధ్యాయులు సిద్ధపడాలని సమావేశంలో పాల్గొన్న ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ ఎన్. సుధాకర్ రెడ్డి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లయన్ కె. రాజశేఖర్ రెడ్డి, జిల్లా జి ఎస్. టి కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, క్లబ్ కార్యదర్శి పి. సురేశ్ కుమార్, కోశాధికారి లయన్ సుదగాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# లాండ్రో మార్ట్ ను వినియోగంలోకి తీసుకురావాలి

- నగర మేయర్ గుండు సుధారాణి
- పోతననగర్‌లో గల లాండ్రో మార్ట్ ను క్షేత్ర స్థాయిలో సందర్శన





వరంగల్ టౌన్, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : లాండ్రో మార్ట్ ను వినియోగం లోకి తీసుకురావాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. మంగళవారం వరంగల్ పరిధి పోతన నగర్ లో గల లాండ్రో మార్ట్ ను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్ధవంతం చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పోతన నగర్ లో గల లాండ్రో మార్ట్ ను పరిశీలించి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లాండ్రో మార్ట్ లో గల యంత్రాలకు ఏమైనా నష్టం వాటిల్లిందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్, నిర్వహణ కోసం టెండర్ పిలిచి సాధ్యమైనంత తొందరగా మార్ట్ ను వినియోగం లోకి తీసుకురావాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ మహేందర్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఏఈ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మహమ్మద్ అయ్యూబ్ కు శుభాకాంక్షలు వెల్లువ

## - పిసిసి సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



వరంగల్ టౌన్, నవంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య, కష్టపడ్డ కార్యకర్తలకు ఫలితం దక్కిందని నిదర్శనం ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల్లో భాగంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అయ్యూబ్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్ ఒక ప్రకటన లో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ 2017 ముందు నుండి ఎవరైతే కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డారో వారికే ఫలితం దక్కుతుందని అనడం చాలా సంతోషకరంగా ఉందని కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపుని ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని అన్నారు. ఏఐసీసీ, పిసిసి, మంత్రులు ఎమ్మెల్యేలు గుర్తించి ఇవ్వడం చాలా హర్షకేతంగా ఉందని మహేష్ అన్నారు.